R.No.M.3152 Estd. 1930.

జమీన్ రైతు

సంపుటం 16 సంచిక 41 | శుక్రవారం 13—10—44 నెల్లూరు. | వెల 0—1—6.

R VP 303 NELLORE H.O.

పాకిస్థాన్ వాద ప్రతివాదాలు

—×·×—

...రీ బయటపెట్టినట్లు 'పాకిస్థాన్' అంటే యేమిటో జనాబ్ జిన్నా ఈనెల 4 తేదీనబయటపెట్టేరు. సరిహద్దు, పంజాబ్, బెలూచిస్థాన్, సింధు, బెంగాల్, అస్సాంరాష్ట్రములతో యిప్పుడున్నవి వున్నపాళంగా సర్వతంత్ర స్వతంత్రయగు ఒకప్రత్యేక రాజ్యంగ నిర్మించబడుటే పాకిస్థానాయనీ, ఆరాష్ట్రములలోని ప్రజల యిష్టాయిష్టములతో సంబంధంలేకుండా, వాటిని ఒక ప్రత్యేక రాజ్యంగా గుర్తించాలనీ, అథవా ప్రజల అభిప్రాయ మవసరమైనా, మహమ్మదీయుల అభిప్రాయమే గైకొనబడాలనీ జనాబ్ జిన్నా బహిర్గతపరచారు.

సంతృప్తి పరుస్తున్నకొద్దీ కోరికలు ఒకటివెనుక ఒకటి కొత్తకొత్తవి బయటకొస్తుంటాయి అనుట కిదొకనిదర్శనం. 1940 లాహోర్ లీగు తీర్మానంలో "ముస్లింలు అధికసంఖ్యాకులుగావున్న ప్రాంతాలు" అనివుందిగాని, "రాష్ట్రాలు" అని లేనేలేదు. బొంబాయి సంభాషణల ఫలితంగా, యీవిధంగామారి జిన్నా మరొకమెట్టు యెక్కినాడన్నమాట.

జిన్నా చెప్పేట్లు "భాగాలు" అంటే రాష్ట్రాలే అని అర్థంచేసుకున్నా అస్సాం రాష్ట్రంలో హిందువులే అధికసంఖ్యాకులు, మరి అదెట్లావెందుతుంది? కాబట్టి జిన్నా రాజ్య (లేక సామ్రాజ్య?) వ్యామోహంలో వున్నాడనియే తలంచవచ్చు.

జిన్నాగారి యీవైఖరిని పలువురు మహమ్మదీయ ప్రముఖులే నిరసించారు. యిక హిందువుల నిరసన ప్రతిఘటన సవర్కార్, మూంజీలద్వారా తెలియుచునేవున్నది. అఖిలభారత పాకిస్థాన్ ప్రతికూల మహాసభ ఈనెల 7 తేదీన ఢిల్లీలో శ్రీ రాధా కుముద ముఖర్జీగారి అధ్యక్షతన సమావేశమై పాకిస్థాన్ ప్రతికూల తీర్మానంచేసింది.

జిన్నాగారి యీ కొత్త ధోరణిపై జాతీయవాదుల దృక్పథముగూడ, ప్రాతికూల్యంనే ప్రకటించుచున్నది. శ్రీమాన్ రాజగోపాలాచారిగారు మద్రాసులో ఉపన్యసిస్తూ "గాంధీ-రాజాజీ సూచనలు రద్దుకాలేదు, అవి యింకా నిలచియేవున్నాయి" అన్నారు. ఇంకా ఆయన "దేశవిభజన జరుగకుండానే మహమ్మదీయ హక్కులు రక్షింపబడుమార్గం సూచించగలను. జిన్నా మహదవకాశాన్ని జారవిడచు కొన్నందున. గాంధీజీ తన బుద్ధి కౌశల్యమునంతా, దానిమీదపై ఐక్యత నిర్మించుటకు వినియోగించినా- యేనాటైనా విభజన జరుగుతుందా అనేది నాకూ కొంచెం సందేహంగానేవుంది" అన్నారు.

నానాటికి మితిమించిపోవుచున్న హిట్లర్‌కోర్కెల పీడేత్సులకై యూరప్‌లో హిట్లర్‌కు ఒక్కొక్కదేశాన్ని అహుతి యిస్తువచ్చిన బ్రిటిష్, ఫ్రెంచి నాయకులే చిట్టచివరకు విసిగి, 'వేసారి 1939 లో యెదురు తిరుగలేదా?

అట్లే చరిత్ర యిక్కడగూడ వ్రాయబడునేమో! లాహోరు తీర్మానంలో "భాగము" లు బదులు రాష్ట్రాలు అని దిగిచే మార్పించి జిన్నా మరొకమెట్టు యెక్కితే, జాతీయవాదులు భారతదేశం యేకజాతి అను సిద్ధాంతంపై కొనదాకబోయి జననం ఖ్యాసుబట్టియే, ఐక్య భారత రాజ్యాంగంలో మైనారిటీలకు స్థానాలుంటాయనీ, విభజనే తగదనీ అనవచ్చునేమో!

ఏమైనా ఇన్నాళ్ళనుంచి రేడపుకొంటున్న పాకిస్థాన్ రూపం బయటపెట్టి జిన్నాగారు ప్రోసెందం ...చ్చిన్న తెరిపించారు.

ఆచార్య రంగాగారి విడుదల.

9 తేది తంజావూరు ఆసుపత్రినుండి బేషరతుగా విడుదలచేయబడిరి.

తంజావూరు జైలులో డిటెన్యూగావుండిన ఆచార్య రంగాగారు 9 తేదిసాయంత్రం తంజావూరు ఆసుపత్రినుండి బేషరతుగ విడుదల చేయబడిరి. రంగాగారి దేహస్థితి యేమీ బాగుండలేదు.

10 తేది మద్రాసువచ్చి శ్రీ వాసా సుబ్బారావుగారి యింట్లో బసచేసి, డాక్టర్ చెరియన్‌గారివద్ద చికిత్స పొందుచున్నారు.

13 తేది రాత్రి బయలుదేరి, 14 తేది నిడుబ్రోలులో జరుగు ధాన్యం పుత్పత్తి దారుల సభకు హాజరై, పదిరోజులు నిడుబ్రోలులో విశ్రాంతి తీసుకొని, 24 ప్రాంతం బయలుదేరి రెండురోజులు విశాఖజిల్లా ఏజన్సీప్రాంతంలో పర్యటనచేసి, వరాసరి సేవాగ్రామంవెళ్లి గాంధీజీని దర్శించుకొని అటనుండే ఢిల్లీ వెళ్తారు.

ఉత్తరాదినుండి వచ్చినపిమ్మట ఆంధ్రజిల్లాలన్నీ పర్యటన చేయదలచినారు.

రంగాగారు 1942 నవంబరు 4 తేదిన అరెస్టు చేయబడ్డారు.

వీరరాఘవుని కోటవద్ద ఆనకట్ట నిర్మించండి.

—:(o):—

కందుకూరు డివిజన్‌లో పదివేల యకరాలు సాగవుతుంది.

నెల్లూరుజిల్లా రైతుసంఘ సహాయకార్యదర్శి శ్రీ దివి కొండయ్యగారిట్లు వ్రాయుచున్నారు:

కందుకూరు డివిజన్‌లో, కందుకూరు గ్రామముకు తూర్పున నాలుగుమైళ్ల దూరములో మూడు వాగులు కలియుచోట ఒక పెద్ద చెర్వు కట్టించవలెనని ప్రభుత్వమువారు సర్వేచేయించారు. కాని సర్వేయర్ల సలహామీద ఆ చెరువు నిర్మాణము మానుకొనినట్లు తెలియుచున్నది. నిజముగ ఆచెరువే నిర్మించినచో నాలుగైదు గ్రామములు నాశనమై యుండును.

ఈ చెరువుకుగాను వ్యయపరచతలచిన ధనములో మన్నేరుకు వీరరాఘవుని కోటదగ్గర ఆనకట్ట నిర్మించి, మోపాడు, మాచవరము చెరువులు ఒకటిచేసి మన్నేరునీరు పెట్టినచో మాచవరం, కందుకూరు మొదలు సముద్రమువరకున్న ప్రదేశము అత్యుత్తమ మాగాణిగా మారుటకు వీలున్నది. ఈ ప్రదేశములో ఎన్నియోవేల ఎకరములు సాగుకు లాయఖయగు బంజరుగూడవుంది. సుమారు 5000 ఎకరాలు అధికంగాపారై, ఆహార సమస్యా పరిష్కారముకు దోహదకారియగును. దాదాపు 50,000 రూపాయలవరకు రైతులు కంట్రిబ్యూషన్ యివ్వటానికి యీనాటికీ సిద్ధంగాయున్నారు. రైతుల వద్దనుండి లోగడ 25000 లు యిందుకై ప్రభుత్వము వసూలుచేసి వాపస్‌చేసింది. ప్రభుత్వమునేదైన ఈ నిర్మాణమునకు తక్షణము పూనుకుంటే సర్వవిధముల శ్రేయస్కరము.

ఈ విషయమై నవంబరు నెలలో ప్రభుత్వము వద్దకు రైతు సంఘము తరపున రాయబారము తీసుకొని వెళ్లతలచినాము.

విశాఖ మలేరియా బాధితులకు ఉచిత వైద్యసహాయం.

ఉత్తర విశాఖజిల్లాలో మలేరియావ్యాధి తీవ్రంగా వ్యాపించియున్నది. గాన విశాఖజిల్లా మలేరియా వ్యాధిపీడితుల స్వాస్థ్యసంరక్షణార్థం యిదివరకు రాయలసీమ, బెంగాల్, బీహార్, ఒరిస్సా వారలకు ఉచితముగా అంపబడిన "శతపథీన్ లీవెర్స్ లేబరేటరీ" వారి దివ్యౌషధం ఉచితముగా పోష్టు ఖర్చులు భరించుకొంటూ యివ్వ నిశ్చయించినారు. గాన విశాఖజిల్లా ప్రజలు తమకు కావలసిన ఔషధమును శతపథీన లీవెర్స్ లేబరేటరీ, నౌపడా, విశాఖ జిల్లా అడ్రసుకు వ్రాసి తెప్పించుకొనేది.

భారతమిత్రుడు విల్కీ మరణం

ఈ 7 తేది ప్రపంచరాజకీయవేత్తలలో ఒకరును భారతమిత్రుడునగు వెండల్ విల్కీ మరణించారు. ఈయన మరణం భారత జాతీయోద్యమానికి తీరని నష్టం. పతితదేశాల స్వాతంత్ర్యావశ్యకతను లోకానికి చాటు 'ఏకప్రపంచం' అను యీయనపుస్తకం అతి స్వల్పకాలంలో విపరీతంగా ఖర్చయింది.

ప్రభుత్వానికి రంగాగారి ప్రశ్న

పగసాధించటమే ప్రభుత్వసంకల్పమా?

అల్లరులకు బాధ్యత ప్రభుత్వముదేనని గాంధీజీ రుజువుచేసినా దేశభక్తులను విడిపించరేమి?

'చేనేత' ప్రత్యేకసంచిక.

20 తేది జమీన్‌రైతు చేనేత పారిశ్రామిక సమస్యలపై ప్రత్యేక వ్యాసాలతో ప్రత్యేక సంచికగ వెల్వడును.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ మెంబర్ల ఆరోగ్యం.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులు డా. సయ్యద్ మహమ్మద్ గారు ఆరోగ్యకారణాన, అహమ్మద్ నగర్‌కోట జైలునుండి విడుదలైనారు.

అదే జైలులోవుంటున్న ఆధ్యక్షులు అజాద్ 42 పౌనులు, జవహరలాల్ నెహ్రూ 14 పౌనులు తగ్గారు. మిగతావారంతా ఆరోగ్యంగానే వున్నారట.

లోకాభిరామాయణం

—— చండి జగన్నాథం. ——

జిన్నాసాహెబుకు అవ్వాకావలె, బువ్వా కావలెనట. బువ్వ ముఖ్యమైతే కలిసివుండడం మంచిది, కాదంటావా, విడిపోయి కలగలుపుగా వుండడం శ్రేయస్కరం. అంతేగాని ఇప్పటి బ్రిటిష్ రాష్ట్రాలను చెక్కుచెదరకుండా పాకిస్థాన్‌లో కల్పమంటే, కల్పగలవారెవరు? అక్కడి ప్రజాభిప్రాయం తెల్సుకోకుండా, ఆ రాష్ట్రాలన్నిటినీ దానవిక్రయాధికారాలతో జిన్నాపరంచేయడానికి గాంధీ ఎవరు? గాంధీ మహానుభావుడే, ఆయనఆజ్ఞ అనుల్లంఘనీయమే. అట్లని చేతులారా తీసుకెళ్ళి ఆక్కడి హిందువులనందరినీ ముస్లింరాజ్యవశంచేసి ఆయనరాగలడా?

కడకు ఇది 'పిచ్చిగుదిరితే పెండ్లి; పెండ్లయితే పిచ్చి గుదురుతుంది' అనే సామెతకొచ్చింది. స్వరాజ్యంవస్తేగదటయ్యా సాయెబులకు పాకిస్థానవచ్చేది? అని జాతీయవాదులు ప్రశ్నిస్తున్నారు. 'పాకిస్థాన్ అంటే మా రాజ్యంలో మా స్వరాజ్యంమాట యిదిఅయితే స్వరాజ్యసమరంలో మాదే ముందునడక' అని ముస్లింలీగర్లంటున్నారు.

స్వరాజ్యం కావలెనని ఉభయపక్షాలకు గాఢమైన వాంఛితం ప్రత్యక్షమేగనక త్వరలోనే ఇకసమాధాన మార్గం పొడగట్టవచ్చునని తోస్తున్నది.

రెండేండ్లనాడు 'ఈద్‌పండుగ సందేశంలో మౌల్వి విరచిత 'సమాధానమార్గం' (కాంప్రమైజ్) ఆదర్శగ్రంథంగా పఠనీయమని జిన్నాసాహెబ్‌స్వమతస్థులకందరికీ ప్రబోధించెనుగదా! ఈతరుణంలో ఏతద్గ్రంథసారాంశం తీగవియంత మస్తిష్కం లోకి కసీసం ఒక చిన్నమెట్టు దూరకూడదా?

• • •

శుభవార్త: రవీంద్రకవిచంద్రుని 'గోరా' నవలను, 'తాజ్‌మహల్' దృశ్యాలను వెండితెరపై ఎక్కించడానికి ఒకపెద్ద బ్రిటిష్‌సినిమాకంపెనీ ఆరికాళ్లు తలపెట్టినారు. ఇందుకు సంబంధించిన విషయ సంగ్రహణంకొరకై ఒకపెద్దమనిషిప్రస్తుతం దేశంలో కృషిచేస్తున్నాడు.

• • •

దబ్బులేనివాడు దుబ్బుకు కొఱగాడంటాంగదా మనం; ఇక ఆ సామెత అర్థహీనమైపోతుంది. విల్బర్ట్‌ఫౌలర్ సూచన ఆదరణయోగ్యమైతే. 'డబ్బు పాలదయ్యా' అనే మాట కు తావుండదు. శక్తి (Energy) సంపదకు మూలంగాని. రూపాయలు, నవరసులు, డాలర్లు, పౌనులు గావని ఆయనవాదం. సూర్యునిలో ఎంతశక్తి ఉద్భవమవుతుందో, అంత శక్తి మానవశరీరంలో ఉత్పన్నంకాగలదని ఆయన సిద్ధాంతం. 10 గ్రాముల (Grams) నత్రజని నగటున ఒక మనిషికి ఆహారంగా నిత్యంఅవసరం, ఇది 300 కాలోరీల (Calories) శక్తికి సమానం. ఈ శక్తి ప్రమాణం అనుసరణీయమైతే ప్రాజెక్టులేనా, వంతెనలేనా, కాల్వలేనా ఏవైనాసరే నిర్విరంతరగా అఖండకొల్లగా నిర్మించుకుంటూపోవడమే పని!

హిట్లర్, శ్రామికులాల్య సంస్థాపకులగు బోర్షివిక్కుల గర్వ విరోధిఅని అందరం ఎరిగినసంగతే. ఆతడుకూడా అవసరం కర్తవ్యనికి ఇట్లనవలసివచ్చిందని ఫౌలర్ తెలియజేస్తున్నాడు. "జర్మన్ ప్రజ శ్రమించేటంతవరకు, నాకేలాటి భయంలేదు. ఈ యిదినవ మార్క్సు దృష్టిలో 'శక్తియే మూలధనం. నమ్మకమే ఆరువు.'"

దీనికథ ఇంకా చాలావుంది. విపులీకరణకై ఒక అర్థికశాస్త్రజ్ఞుని కోరదమైనది. అతడను గ్రహించెనా, జమీన్‌రైతు పాఠకులకు ఈ సూత్ర ప్రతిపాదన విశదం కాగలదు.

• • •

కాంగ్రెస్ సంస్థను అన్నిపక్షములకు (కాంగ్రెసులోని) అంగీకారయోగ్యంగా పునర్నిర్మించవలెనని గాంధీ సంకల్పమైనట్లు ఒక వార్త ప్రకటితమైనది. దేశంలో అదునికత్వం, సామాజికవాదలీరి తెలకొన్నవి. మన రాజకీయుష మార్గంలో అవి పేక, పసుగువలె వచ్చి కలిసిపోయినవి. పోతున్నవి. అది గమనించక అల్లా పాతపద్ధతిలో మళ్లీ మొదలాయెనా, పురోగామితత్వం జీర్ణించుకున్న జాతీయ విద్యార్థిలోకం కలిసిరారు. జాతీయ కిసాన్ శక్తులు దూరమైపోతవి. నవ్య వసీముతైన కాంగ్రెస్ సమేయులు విముఖులుగాక మానరు.

బొంబాయి కాంగ్రెస్‌సంఘ కార్యదర్శి యస్. కె.

—కొరవ శివ పేర్కోవ

మార్క్సిజము, గాంధీయిజముల తారతమ్యం

జాతీయ విప్లవ సందేశం
మూలం ఆదర్శంగా
అనుసరణీయోదారం.

గాంధీయిజము, మార్క్సిజములకు మూల సూత్రములలోనే ప్రధాన భేదముంది. మార్క్సిజము పారిశ్రామిక శ్రామికుల నాగరికత దృష్టిలో పెట్టుకున్న ఆర్థికవిధానమే కావలెనంటుంది. కాని గాంధీయిజం అట్లుగాక గ్రామీణ నాగరికత, ఆర్థిక విధానములే పతితదేశాలకు, వ్యవసాయికదేశాలకు ముక్తిమార్గమని ప్రబోధించుతుంది.

గాంధీజీగూడ ప్రతివారు కనీస జీవితావసర ముంను చేకూర్చివ గాలి. సీరువలె పొందు జీవనవృత్తికి, ఒకవృత్తినవలంభించుటకు హక్కు గల్గివుండాలని అంటారు. జాతీయావసర వస్తూత్పత్తి వ్యక్తుల చేతులలోగాని, యితర జాతుల, దేశాలచేతుల్లోగాని వుండరాదని, అదంతా ప్రజల అధికారంక్రిందనే నడవాలని. అనాడే భారతదేశ ముక్తోనేగాక, ప్రపంచమందంతటా నగ్నరూప ముల్తోనున్న నేటి దారిద్ర్యం అంతరించగలదని అంటారు.

గ్రామీణ నాగరికత.

ముఖ్యంగా భారతదేశ ఆర్థికవిధానము నాగరికతలగురించి తెల్పుచూ "దేశ వైశాల్యము, జనసంఖ్య శీతోష్ణస్థితి....ఇవన్నీగూడ భారతదేశ గ్రామీణ నాగరికతను శాశ్వతంగా వెలిగించి దానిస్థానే పారిశ్రామిక నాగరికతను చొప్పించుట అసంభవం, అధర్మం" అని అన్నారు.

కావునే గాంధీజీ ఆర్థికవిధానమంతా గ్రామము, వ్యవసాయముల దృష్టితోనే నడుస్తుంది. ఒక వంక వ్యాపార, పారిశ్రామిక, పట్టణ కార్మికులకున్నూ! మరొకవంక వ్యవసాయకులు, గ్రామీణులకున్నూ సక్రమంగా, సమముగా దేశసంపద పంపిణీ జరగాలని గాంధీజీ ఆశించుతారు. ఇట్లు ఒక్క దేశంకే గాదు. ప్రపంచమంతటికీ యీ పంపిణీవిధానం వర్తించాలంటారు. వ్యవసాయకదేశాలు, పారిశ్రామిక దేశాలమధ్య ప్రపంచసంపద పంపిణీలో జరుగుచున్న వేటలక్రమాలు, అధర్మములు అంతరించాలని వ్యవసాయిక, పారిశ్రామిక దేశాల మధ్య ప్రపంచ ఆర్థికసంపద సక్రమంగా, సమముగా పంపిణీ జరగాలనే గాంధీజీ ఆశయం.

మార్క్సిజముమీద నిర్మించబడిన రష్యా ఆర్థికవిధానముగూడ యీవిధముగాలేదు. పారిశ్రామిక దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు, సోషలిస్టు పార్టీలు తమదృష్టినే యీ విషయమువైపుకు మరల్చలేదు. ఎంతసేపటికి, పారిశ్రామిక యజమానులు శ్రామికవర్గములమధ్య ఆర్థికసంపద పంపిణీలో జరుగుచున్న అన్యాయముమీదనే వారి దాన్యమంతా లగ్నమైవుంది. వ్యవసాయకులు వారి చూపులో లేనేలేరు.

ప్రపంచంలో గాంధీజీ, క్రైయల్స్‌పర్డులున్ను, నాలోంట్లు మరికొందరున్నూ మాత్రమే ప్రపంచ ఆర్థిక సంపద పంపిణీలో జరుగుచున్న యీ అన్యాయాన్ని గమనించి, తన్నిర్మూలనకు కృషిచేస్తున్నారు.

గ్రామీణ ఆర్థికవిధానము, రైతులే గాంధీజీ ఆర్థికసూత్రములకు వెన్నెముక. కాని మార్క్సిజ ఆర్థికసూత్రములకు పారిశ్రామికకూలీలు మాత్రమే వెన్నెముక. ఇదే గాంధీజం, మార్క్సిజములమధ్య ప్రధాన తారతమ్యం.

అమెరికా, జపానులలోని "చిన్న పారిశ్రామిక సంస్థలు" పాశ్చాత్య దేశాలలోని "గార్డెన్‌సిటీ" పద్ధతులు కొంతవరకు గాంధీయ ఆర్థిక విధానమునే అనుసరిస్తున్నాయి.

పారిశ్రామిక విజయం

పారిశ్రామిక విధానపు విజయ రహస్యము వ్యవసాయదేశాలను, వ్యవసాయ తరగతులను పారిశ్రామిక విధానం దోచుకొనగల్గుటలోనే. 29-35 ఆర్థికమాంద్యపు రోజులలో అమెరికా పారిశ్రామికులు ఆర్థికమాంద్యపు దెబ్బనుండి కోలుకొనుటకు ఎంతో తంత్రంపన్నారు. తమ పారిశ్రామిక వస్తువులు అమ్ముకు పోవాలంటే మార్కెట్లు గావలిగదా! తమ వస్తువులను కొనవలసిన రైతులు దివాళా తెత్తారు. ఇక తమ వస్తువులు అమ్ముడుపోయేదెట్లా? రైతుల కొనుగోలు శక్తిని పెంచితేనేగాని, తమ వస్తువులమ్ముడుపోవు. కాన రైతుల కొనుగోలు శక్తి పెంచుటకు, వ్యవసాయవస్తువుల ధరలు పెంచుట ద్వారా పరుపుమీద దుద్దారు. యీ అధికభారముమ పంపం ఎక్కడనుంచి భరించుతుంది అనేదివారి కేల? ఎవరెట్లుపోతే వారికేం? వారివ్యాపారం చల్లగాసాగి వారి జేబులు నిండితేచాలుగదా?

ఆర్థిక మాంద్యములు

యంత్ర సహాయాన స్వల్ప మానవశక్తితో, అధికఫలితం సాధించవచ్చు. యంత్రసహాయంవల్ల చేకూరు అధికఫలం యిప్పటివరకు పారిశ్రామికులకే గుత్తయైనది. కాని యీ ఆర్థికమాంద్యం ఒక్క విషయాన్ని నిరూపించింది. ఫలితంలో కొంతభాగం రైతులకు చేర్చగల్గనిదే యంత్ర పరిశ్రమలు మనజాలవు అని (29—35) నిరూపించింది. అంతేగాక 1929-35 ఆర్థికమాంద్యం మరొకవిషయాన్నిగూడ నిరూపించింది. రైతుల దోచుకొనుటకుగూడ ఒకపరిమితి వుండాలి. ఆ పరిమితికిమించి రైతులను దోపిడి చేసేట్లయితే రైతులు దివాలాతీస్తారని, తత్ఫలితంగా ద్యాంకులు దివాళాతీసి, ప్రపంచ ఆర్థికమాంద్యమునే తెచ్చిపెట్టుననిగూడ ఆ అనుభవము ప్రకటించుచున్నది.

"ఆర్థికశాస్త్రజ్ఞులు, సనాతన సోషలిస్టులు చెప్పే కారణాలు మారకము, సుంకములు, కార్మిక నిరుద్యోగము, పారిశ్రామిక వస్తువుల అధికోత్పత్తివల్లగాక రైతులు, కూలీలను మితిమించి దోపిడి చేయుటవల్లను, వారి ఆర్థిక సంపద పెంపొందకపోవుటవల్లను, వారికొనుగోలుశక్తి క్షీణించుటవలన మాత్రమే ఆర్థిక మాంద్యము లేర్పడుచున్నాయి. అని 1929-35 ఆర్థికమాంద్యంవల్లనేనిరూపణయింది.

వ్యవసాయవస్తువుల ధరలు నూటికి 25 వంతుల హెచ్చున పెంచుటద్వారాను, పంటపుత్పత్తి భూమి నిర్ణయించుటద్వారాను, పంట వుత్పత్తిభూమి తగ్గించిన రైతులకు నష్టపరిహార మొసంగుటద్వారాను, దిగుమతి సుంకముల విధానంద్వారాను, రూజ్‌వెల్టు "న్యూడీలు" ఆర్థికపాలన రైతుల పంటలకు అధికధరలు చేకూర్చింది. ఐతే యీఅధికధరల నెవరుభరించారు? పారిశ్రామిక వ్యాపారవర్గములే. వారీ అధికధరల నేలభరించారు? భరించనిచో వారి పారిశ్రామిక వ్యాపార యంత్రములు మూలబడి, బ్యాంకులు దివాళాతీసి నిరుద్యోగం ప్రబలి తమకేమాత్రం లభించని స్థితివస్తుంది. కావునే అధికధరలు భరించారు. అయినా ఇది ఎక్కడనుండి వచ్చిందనుకున్నారు? తమ పారిశ్రామికవిధానం పోగుచేసిపెట్టిన అపారమైన లాభమునుండి వచ్చేదన్నే.

అమెరికా సంయుక్త రాష్ట్రములు న్యూడీలు పాలనవల్లనే యీమాత్ర జాతీయసంపద పంపిణీకి నిల్వగల్గినది. అమెరికాలో నూటికి 50 మందిమాత్రమే పారిశ్రామిక జీవనాధారులగుటయున్నూ, అమెరికా పరిశ్రమలు తేపేటా విశేషలాభము నార్జించగల్గి నవగుటవలన మాత్రమే ఇది సాధ్యమైంది.

—

రాయిగారి రాజకీయాలు: (3)

— మైనేని రామకోటయ్య, బి. ఏ.,

రాజకీయకార్యక్రమము: ప్రభుత్వనిర్మాణము.

ఈ పనులను సాధించడానికి గాంధీజీ "సత్యాగ్రహాయుధాన్ని" సృజించాడు. మనం నిర్మించబోయే ప్రభుత్వంకూడా అహింసమీద ఆధారపడాలి అహింస ఆయనకు జీవగర్ర ప్రాకారం: పోలీసులు, కోర్టులు, సైన్యం మిలిటరీలేకుండా పరిపాలన సాగించగల్గిన ధిషనాధురంధరులు, జ్ఞానయోగులు, కర్మవీరులు ప్రభుత్వ యాజమాన్యము వహించాలి. మన కష్టాలను, సాధకబాధకాలను తీర్చుకొంటానికి సత్యాగ్రహసాధనాన్ని మనం ఉపయోగించాలి. మన బాధానుభవంతో శత్రువుయొక్క హృదయంలో పరివర్తనం తీసుకరావాలి. జైళ్లకు వెళ్లడం, లాఠీదెబ్బలు తినడం, చివరకు ప్రాణాలనుసైతము పీడ వెనుదీయకుండా వుండాలి సత్యాగ్రహి అయినవాడు. గాంధిజిని ఒకవిధంగా అరాజకవాది Anarchist అని చెప్పవచ్చు. గాంధీజం అంటూ లేదు గాంధీయమైనపద్ధతి Gandhian way మాత్రమే కలదు అని ఆచార్య కృపాలినిగారి అభిప్రాయం. మానవజీవిత సమస్యలను పరిష్కరించానికి గాంధిగా రవలంబించే విధానం, పద్ధతి విశిష్టమైనది అని ఆయన అభిప్రాయం.

మార్క్సిజం అనేది ఒక పూర్ణమైనమతం System గాదు. అదిఒక పద్ధతి method మాత్రమేనని రాయిగారు చెబుతున్నారు. J. B. S. Haldane కూడా యిలాగే అంటున్నారు. మానవ జీవిత సమస్యల మెడల భౌతికమైన దృష్టిధమ Materialistic outlook కలిగి వుండటమే మార్క్సిజమని ఆయన నిర్వచనము. ఆయన నిర్వచనం ఏమిటి అది అంతే అయివుండవచ్చును. హేతువాదమును ఆధారంచేసుకొని, పరిశీలనా ప్రయోగముల సహాయముతో విజ్ఞానశాస్త్రం ఆవిష్కరించిన పరమ సత్యములే అంగీకారములు. మానవసమాజము Society యొక్క ఉత్పత్తి సంబంధాలు ఒకానొకస్థితిలో A Particular stage or order వున్నప్పుడు ఆధ్యాత్మికవాదం Spiritualism పుట్టి పెల్లుబుకింది. సమాజం ఆదశనుండి మరియొక అభివృద్ధిదశకు మారినపుడు, ఆధ్యాత్మికవాదం ఎగిరిపోయి, భౌతికవాదం సామాజిక జీవితాన్ని దిద్దుతుంది. భారతదేశంయొక్క ప్రత్యేకత ఆధ్యాత్మికత అని అనడం తప్పు. భౌతికవాదము నమలులో పెట్టుతోందను కుంటున్న యూరప్‌కూడా మూడు శతాబ్దముల వెనుక ఆధ్యాత్మికవాదాన్నే దేవట్టింది. మూడు శతాబ్దముల నుండి అక్కడ విజ్ఞానశాస్త్రం Science పెరుగుచుండుటచేత యూరపియను మ్లానసంపం భౌతికవాద పధాన్ముఖంగా నడుస్తోంది. ప్రాచీన భారతవర్షంలోకూడా కపిలుడు, చార్వాకునివంటి నిరీశ్వరవాదులున్నారు. కాని వారి సిద్ధాంతములకు ప్రాబల్యం రానివ్వలేదు అధిక సంఖ్యాకులుగావున్న అభివృద్ధి నిరోధకులు. బౌద్ధమతం అభ్యుదయకరమైనది. అది అసమాన వర్గకులాలంతులు, విప్లవ వ్రతిబూతులైన శంకరుని చే అణగద్రొక్కబడినది. గాంధీజీ చెప్పేదానిలో క్రొత్తదేమీలేదు. ఆయనచెప్పే "సత్యానికి" అర్థం. సమాజంలో అమలులోవున్న వర్గసంబంధాలను Class relations యథాతధంగా వప్పుకోవడమే ఆయన ప్రసరించే "అహింసకు" అర్థం పీడితవర్గాలు Exploited class పీడించేవారిపై తిరుగుబాటు చేయకుండా అణగిమణగి వుంచటమే. భగవద్గీత చెప్పే "నిష్కామ" యోగం శుద్ధమోసము అది ఉన్నత వర్గాల శ్రేయోప్రతిపాదకమైనది అని రాయి అంటారు. (సశేషము. 27-10-44)

—

ఆదివెలమ సంఘం - నెల్లూరు.

—

విరాళము

కోగిలి వాస్తవ్యులు శ్రీ కొడవలూరు రామపులు నాయుడుగారు పై సంఘానికి ఏటా రు 50 లు విరాళమిస్తామని వాగ్దాన మిచ్చినందులకెంతయు కృతజ్ఞులము.

పెళ్లికట్నం

యీనెల 6 తేదిన గూడూరు వాస్తవ్యులు శ్రీ గూడూరు రంగయ్యగారి కుమారులు పద్మనాభయ్య గారికి కొడుటూరు బంటిమిట్ల చిదంబరస్వామి నాయుడుగారి కుమారితె రాజ్యలక్ష్మమ్మగారికి కొరుటూరులో జరిగిన వివాహమును పురస్కరించుకొని వధూవరుల పక్షమున చెరి పది రూపాయలు సంఘానికి కట్నంగా యిచ్చినందుకు పై సంఘం తరపున కృతజ్ఞత తెల్పుచున్నాము.

వధూవరులకు శుభములు చేకూరుగాక.

మీటింగు

పై సంఘ కార్యవర్గ సమావేశం నేటి 15 తేది నెల్లూరు ట్రావెలర్స్ బంగళాలో రాజేంద్రరావుగారి బసయందు జరుగును. —మాచిరి పార్థసారథి. కార్యదర్శి.

—

ఇసుకనుంచి ఇటుకలు.

—

అరకోణారణ్యంలో బంగాళాఖాతం తీరంవద్ద రోడ్లు, వంతెనలు నిర్మాణంలో పనిచేస్తున్న సాపర్లు, మైనరులు అక్కడదొరికే ఇసుకతో యిటుకలు తయారుచేస్తున్నారని ఒక సైన్యపరిశీలకుడు వ్రాస్తున్నారు. ఇసుకను, సిమెంటు, నీళ్ళతో కలిపి ఇటుక అచ్చుల్లోవేసి గట్టిగా నొక్కాలి, తరువాత వాటిని గోనెగుడ్డలతోకప్పి ఆరము మూడు రోజులు ఆరబెట్టినట్లయితే నేనికైనా వాటిని ఉపయోగించవచ్చును. దక్షిణదేశంలోని తిరువాన్కూరు సంస్థానం నుంచి వచ్చినపనివారు రోజూ 2000 ఇటుకల చొప్పున తయారుచేస్తున్నారు. క్రమంగా ఇంకాఎక్కువ తయారుచేస్తారు. ఆవిధంగా చిన్నచిన్న వంతెనలు కట్టుటకుకూడా ఒక పద్ధతికనిపెట్టారు. లెవెలుచేసి ప్రదేశంమీద ఇసుకసిమెంటుకలిపి బాగా మెత్తి దిమ్మిసా చేస్తారు. పదిరోజులలో అది ఆరి గట్టి పడుతుంది. దానిపైన తారురోడ్డువేస్తే మంచిరోడ్డు తయారవుతుంది. సూదాగా చాలా అనుభవంతన్న ఒక ఇంజనీరు దీనికి నాయకుడైవున్నాడు.

—

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బారమండి మిమ్మల విముక్తులజేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

నోటీస్.

యున్యోపతిక్ పండిత
— — డాక్టర్ పి. వి. యస్. రావు,
(దీర్ఘరోగ చికిత్సానిపుణులు)
రంగనాయకులపేట, 98 గోపురంవీధి, నెల్లూరు.
శ్రీ. పురుషుల సమస్త కఠిన, దీర్ఘ వ్యాధులను పూర్తిమీద బాగుచేయుచున్నారు.

గ్రంథసమీక్ష *

బొంబయి ప్లాను

శ్రీ పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి, యమ్. ఎ. యల్. యల్. బి.
అర్థిక శాస్త్ర ప్రధానాధ్యాపకుడు, వి. ఆర్. కాలేజి, నెల్లూరు.

ఈప్లాను మనదేశ ఆర్థిక అభివృద్ధి నాకాంక్షించుచు తయారుచేయబడిన ఒక ప్రణాళిక. ఈ ప్రణాళికకు పలువురు పలువిధాలుగా నామకరణము చేసినారు. "కోటీశ్వరుల ప్రణాళిక"యనియు, "పెట్టుబడిదారుల ప్రణాళిక"యనియు, "టాటా-బిర్లా ప్రణాళిక"యనియు "పంచదశ వర్షప్రణాళిక"యనియు, ఈప్లాను పేర్కొనబడుచున్నది. ఈవిజ్ఞప్తికి ఇన్ని పేర్లొచ్చినా, "బొంబాయి ప్రణాళిక" అనే నామముమాత్రము సుస్థిరమైపోయినది. ప్రణాళిక రచయితలలో ఎక్కువమంది బొంబాయి వారగుటచేనైతేనేమి, బొంబాయిలో ఈ ప్లాను తయారుచేయబడుటవల్లనైతేనేమి; ఈప్లాను బొంబాయిప్లాను అయిపోయింది. అసలు రచయితలు ఈప్లానుకు "భారతదేశ ఆర్థికాభివృద్ధి ప్రణాళిక" అనే పేరుపెట్టినారు.

ఈ ప్రణాళిక రచయితలు దిట్టలు. వ్యాపార వాణిజ్యములలో ఆరితేరిన కోటీశ్వరులకుతోడు అర్థశాస్త్రములో అసమాన నైపుణ్యమును గడించిన ఆర్థికవేత్తలుకూడా ఈకూటములో చేరినారు. ఈ అష్ట దిగ్గజములు: 1. సర్. పురుషోత్తమదాస్, 2. టాటా, 3. బిర్లా, 4. సర్. అర్దేశ్వరదలాల్, 5. సర్. శ్రీరాం, 6. కస్తూరిబాయి లాల్‌బాయి, 7. ష్రాఫ్, 8. డాక్టరు జాన్ మత్తయి.

పురుషోత్తమదాసు అత్యంత ప్రతిభాశాలి. కరెన్సీ సమస్యల కాచి వడపోసినవారు. ధన, విజ్ఞానములు ఈయనలో సమన్వయించినవి. పూజనీయుడు జమ్‌షెడ్జీ టాటాగారి పుత్రుడే ఈటాటా. బిర్లాపేరు తెలియనివారు మన దేశములో అరుదు. మన లక్షాధికారులవలెగాక ఆయనకు ధనతృష్ణతోపాటు జ్ఞానతృష్ణ కూడావున్నది. "ప్రాక్ దేశ అర్థికవేత్త" అనుపేరుతో ఒక చక్కని వారపత్రికను ఢిల్లీలో స్థాపించినాడు. మహాత్మునికి అతిముఖ్యుడు. దలాలుగారు నిన్నమొన్నటివరకు నెలకు 20 వేలు రూపాయల జీతంమీద టాటా కంపెనీకి జనరల్ మ్యానేజరుగావుండి. ప్రస్తుతం రాజప్రతినిధి కార్యనిర్వాహకవర్గ సభ్యుడుగా వున్నారు. సర్. శ్రీరాం, కస్తూరిబాయి లాల్‌బాయిగారలు ఐశ్వర్య సంపన్నులు. ష్రాఫ్‌గారు అర్థశాస్త్రాన్ని బాగా అర్థముచేసుకున్న కొంతమంది భారతీయులలో ఒకరు. ఇటీవల అమెరికాలో బ్రెట్టన్ వుడ్సులో జరిగిన "ప్రపంచ ద్రవ్య మహాసభ"కు మన దేశము తరపున పంపబడిన ఉద్యోగేతర ప్రతినిధు లిరువురలోఒకరు. ఇక డాక్టర్ మత్తయిగారు అర్థశాస్త్ర పండితుడు. ఆచార్య శిక్షణజే, ఒకప్పుడు చెన్నపురి రాజధాని కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకుడు. వీరిని టాటాకంపెనీవారు దలాలుగారి స్థానములో అధిక జీతముమీద నియమించినారు.

ఇక బొంబాయి ప్లానుముఖ్యోద్దేశము ఏదియో, ప్లాను ప్రధాన విధానములెట్టివో పరిశీలించుటవసరము.

ఈప్లాను 15 సం॥రాల ప్లాను. ఈ 15 యేండ్లను మూడు భాగాలుచేసి. ప్రతి 5 సం॥రాలకు ఒక ప్రణాళిక ఏర్పాటు చేయబడింది. ప్లాను ప్రధానాశయం భారతదేశపు సగటు వ్యష్టి ఆదాయాన్ని రెట్టింపు చేయడం. ఇలా వ్యష్టి ఆదాయాన్ని రెండింతలు చేయవలయునన్న, దేశీయ సమిష్టి ఆదాయాన్ని మూడురెట్లు పెంపకము చేయవలసి వుంటుంది. కారణ మేమనగా, భారతదేశీయ సాంవత్సరిక జనాభివృద్ధి సరాసరి 5 లక్షలు. ఈ జనాభా పెంపకానిబట్టి 15 సం॥లలో తలాదాయం సగటున రెండింతలగుటకు దేశీయ వ్యష్టి ఆదాయము మూడింతలు పెరగవలసియున్నది.

భారతదేశము పై అభివృద్ధిని పొందుటకై, దేశీయ పరిశ్రమలు, వ్యవసాయము, సర్వీసులు పెంపకము కావలసియున్నది. ఈ అభివృద్ధి నిమిత్తమై 15 సంవత్సరములలో, వ్యవసాయ నికరోత్పత్తి ప్రస్తుతాధికంకె రెండురెట్లుపై బడగవలసియున్నది; పరిశ్రమల నికరాదాయము పదింతలుగా పెరగవలసియున్నది.

రచయితల అంచనాప్రకారం 15 సంవత్సరముల ప్రణాళిక అవిచ్ఛిన్నముగా అమలు జరుపబడినచో భారతదేశ వరుమానము ఈ క్రిందివిధంగా పెరుగుదల కాగలదని తెల్పుచున్నారు. పరిశ్రమలద్వారా రాగల వరుమానము రు 2250 కోట్లు; వ్యవసాయ వరుమానము రూ. 2670 కోట్లు; సర్వీసుల క్రింద రూ. 1450 కోట్లు. ప్రస్తుతభారతదేశీయ సాంవత్సరిక వరుమానము రూ. 2000/- లు బనచో, ప్రతి భారతీయునికి సగటున వ్యష్టి వరుమానము రూ. 65/- లగుచున్నది. రచయితల ప్రధానోద్దేశము మనదేశీయుల సాంవత్సరిక సగటు వ్యష్టివరుమానము రూ. 135 చేయుట. ప్లానుఅమలు జరిపినచో పై ఆదాయము భారతీయులకు చెందగలదని రచయితల నమ్మకము.

భారతదేశ బావిలాభ్యోదయానికి, వ్యవసాయాభివృద్ధితోపాటు పారిశ్రామికాభివృద్ధి అత్యంతావసరమని రచయితల అభిప్రాయము. ముఖ్యముగా, ప్రణాళిక అమలు జరుపబడే ప్రారంభదశలో విద్యుచ్ఛక్తిని, యంత్రములను, యంత్ర పరికరాలను తయారుచేసే పరిశ్రమల సృష్టించుట అవసరము.

ప్లాను ధనవ్యయ విధానమిది. మొత్తముమీద, మూడు ఐదేండ్లప్లానులకు సంబంధించి, పరిశ్రమలమీద రూ 4480 కోట్లు; రాకపోకలు, వార్తాగ్రహణశాలలు మొదలైనవాటికిగా రూ. 940 కోట్లు; విద్యకుగా రూ. 490 కోట్లు. ఆరోగ్యాభివృద్ధికి రూ. 450 కోట్లు; గృహ నిర్మాణానికిగా రూ. 2200 కోట్లు వెచ్చించవలసివుంటుంది.

పైవానికి కావలసియున్న రూ 10,000 కోట్ల ధనాన్ని ఈక్రింది విధంగా సేకరించవలయునని రచయితల ఉద్దేశ్యము. లండనులో మూతబడియున్న మన రూ 1000 కోట్ల స్టర్లింగు నిల్వ బాకీలు; మన దేశంలో నిరుపయోగంగా, వెండి బంగారు రూపకంగా దాచియుంచబడియున్న ధనము రు 300 కోట్లు. మనము విదేశాలతోచేసే వ్యాపారములో మనకు వచ్చే నిల్వ వ్యాపారపులాభి రూ. 600 కోట్లు; విదేశాలనుండి తేదగిన ఋణములు రూ. 700 కోట్లు, సృష్టింపబడే ద్రవ్యము (అనగా కరెన్సీ నోట్లు విరివిగా అచ్చొత్తించి చెలామణి చేయబడే ద్రవ్యోల్బణము) రూ. 3400 కోట్లు.

ఈ ప్లానును జాతీయప్రభుత్వం అమలులో పెట్టవలయునని రచయితల ఉద్దేశము. ఆర్థిక విషయాలలో సంపూర్ణ స్వాతంత్ర్యమున్న జాతీయ ప్రభుత్వము యుద్ధానంతరము చేకూరగలదని విశ్వసించి ఈ ప్రణాళికను తయారుచేసినామని రచయితలు విన్నవించినారు.

(సశేషము)

* బొంబయి ప్రణాళిక : టాటాబిర్లా ప్లాను : అనువాదకుడు - శ్రీమైనేని రామకోటయ్య, బి. ఏ.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు మహాసభ.

అక్టోబరు ఆఖరున బందరులో జరుగును

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు మహాసభ అక్టోబరు ఆఖరు వారములో బందరులో జరుపుటకు యేర్పాట్లు జరుగుచున్నాయి. సభతోపాటు మూడువరకు పోటీలు (వస్త్రము, వేగములలో) గూడ జరుగును. అన్ని ప్రాథమిక సంఘాలు 20 తేదిలోగా 20 మంది సభ్యులకొకరు చొప్పున ప్రతినిధుల నెన్నుకొని, "రాష్ట్రవిద్యార్థికాంగ్రెస్ కార్యాలయం, లాయర్ పేట, అరండల్ పేట, గుంటూరు" చిరునామాకు ప్రతినిధుల పేర్లు పంపాలి.

ప్రతినిధి రుసుము ఒక రూపాయి.

ఆలపాటి శివరామకృష్ణ,
అఫీసు కార్యదర్శి, ఆం. రా. విద్యార్థి కాంగ్రెస్.

హిందీ సామ్రాజ్యవాదం

బస్తర్ ఆంధ్రుల బాధ:

బస్తర్ (మధ్యరాష్ట్ర సంస్థానం) ఆంధ్రులస్థితి అన్యాయంగా వున్నది. అక్కడ హిందీ రాజభాష, కోర్టుభాష, కడకు అదే "మాతృభాష"గా పరిణమించింది: నిజానికి సంస్థాన ప్రజలలో ఎవరికీ హిందీ మాతృభాషగాదు. అయినప్పటికీ సంస్థానంలోని 40 ప్రాథమిక పాఠశాలలో బోధించేది మాతృభాషలుగావు. హిందీ. తెలుగు పాఠశాలలోనూ అంతే. కొండవారి పాఠశాల ఒకదానిలో మాత్రం కొన్నేండ్ల క్రితం ఒక తెలుగు మాస్టరును వేశారు.

ఈ అభాగతిని తొలగించడానికి జరిగిన ఆందోళన ఫలితంగా తెలుగు చదువుకు రాధాకృష్ణాస్కీమ్ ప్రతిపాదితమైనది. కాని ఉపాధ్యాయులు దొరకడం లేదని అధికార్లు సాకుచెప్పి, స్కీమ్ అమలు ఆలస్యం చేస్తున్నారు. కనక తెలుగు మాస్టర్లు దొరవతో ముందుకువచ్చి Home and judicial member(Post)JagdalpurBaster State, పేర దరఖాస్తులు పంపుకోవలెనని బస్తర్ ఆంధ్రసంఘ కార్యదర్శి తెలియజేస్తున్నాడు. వీరి విజ్ఞప్తి పెడచెవినిబడదని ఆశిస్తున్నాము.

గుంటూరు విద్యార్థులయిబ్బంది

ఈ సంవత్సరమందు ఆరునెలలక్రితము ప్రభుత్వమువారు రేషనింగు పద్ధతిని గుంటూరు నగరమందు అమలులోనుంచిరి. అపుడు భోజనశాలాధికారులు నెలభోజనమునకు రు 20-0-0 లు వసూలుచేసినారు. ప్రస్తుతము ప్రభుత్వమువారమలునందుంచిన రేషనింగుమేరకు ఆహారపదార్థములు దొరుకుచున్నను ఏమీ కారణములేకుండా ఈ నగరమందు నెల భోజనమునకు రు 24-0-0 చేసిరి. కాని ఆంధ్రరాష్ట్రంలో ఏ జనసంచార ప్రదేశమందూ రు 24-0-0 నెలకు గైకొనుచుండులలేరు. ఇట్టితరి సుమారు 8000మంది విద్యార్థి బాహుళ్యముగల గుంటూరులోనే ఇవ్విధముగా యున్నందున విద్యార్థులమైన మేము చాల కష్టములకు లోనగుచున్నాము. కావున భోజనశాలాధికారులు వెనుకటిరీతిగానే చేయవలెను.

* * *

ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెసుఆఫీసు కార్యదర్శియైన ఆలపాటి శివరామకృష్ణ, గుంటూరు తాలూకా యువజనకాంగ్రెసు అర్గనైజరైన యస్. బాలకోటయ్య మరి యితర యువజన, విద్యార్థికాంగ్రెసు సేవకులు ఈ గాంధివారములో ఖద్దరుయొక్క విలువను, ఉత్పత్తిచేయునవసరమును గుంటూరు పురజనులలో ప్రచారముచేయుచు ఇప్పటికి రు 440-0-0 వెలగల గుడ్డలఅమ్మకము చేసిరి.

రైతుసంఘు నాయకులతో కమ్యూనిస్ట్ ముఖ్యుల రాజీ చర్చలు

రైతులకు అపచారంచేసేవారితో కలయిక సాధ్యంకాదని రైతునాయకుల స్పష్టీకరణ.

(మా ప్రత్యేక విలేఖరి)

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం (రిజిష్టర్డు) నాయకులైన శ్రీమతి గోగినేని భారతీదేవి. గోగినేని లక్ష్మీనారాయణ, నన్నపనేని వెంకటసుబ్బయ్యగార్లతో రెండు కిసానుసభల కలయికను గురించి మాట్లాడుటకు 26 వ తేదీన బెజవాడనుండి కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతుల చెలసాని వాసుదేవరావు, కడియాల గోపాలరావు, వంకాయల ప్రసాదరావుగార్లు నిడుబ్రోలు వచ్చారు.

రెండు వర్గాలమధ్యయున్న రాజకీయ, ఆర్థిక విభేదాలు చిన్నవికావని అతి ముఖ్యమైనవని అందువలన ప్రధానసమస్యలపట్ల తీవ్ర అభిప్రాయ భేదాలున్నప్పుడు ఉభయులుకలిసి ఒక ప్లాటు ఫారముమీద, ఒకే రంగంలో పనిచేయుట అసంభవము, అనవసరమని జాతీయ కిసానుసభ నాయకులు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారు. ముఖ్యంగా ధాన్యసేకరణ ధరల విషయాలలో కమ్యూనిస్టు కిసానుసభ రైతాంగానికి తీరని అపచారము చేసిందని గూడ లక్ష్మీనారాయణ ప్రభృతులు మాట్లాడిరి. రైతులఆపదలు యిబ్బందులను దృష్టిలోపెట్టుకొని (1) పర్జెంటా ఒకటికి పురిదగ్గర నే రు 12 యుండాలని (2) "కళ్లంలో గింజలు కళ్లంలోయుండాలని" ప్రకటించిన గ్రైన్ కంట్రోలు ఆర్డరు రైతులకు నష్టముగాన రద్దుచేయాలని. నిడుబ్రోలులోని రాష్ట్ర రైతు సంఘం (రిజిష్టర్డు) ప్రచారంచేస్తుండ: పుట్టి 1కి రు 11 లు సరిపోతుందని అంతకంటె రైతులు హెచ్చు ధరకోరుట అక్రమము, అన్యాయమని (2) గ్రైన్ కంట్రోలుఆర్డరు హర్షింపదగినదని (3) ధాన్యం పండించిన రైతుదగ్గిర ధాన్యం ఎలావుండినా తిండి దొంగయని కమ్యూనిస్టుల రైతు సంఘాలు ప్రచారము చేయుటలోనే ఉభయ రైతుసంఘాల మధ్య తీవ్ర అభిప్రాయ భేదాలున్నవని. అటువంటప్పుడు యిరుపక్షాలవారు ఏ ఒక్క కిసాన్ యితర సమస్యలపట్ల కలిసి పనిచేయుట హాస్యాస్పదము. ఒకరినొకరు మోసగించుటయనీ, కనుక మొదలైన విషయాలలో ఎవరిధోరణి వారనుసరించి వారు. ఎవరిశక్తి కొలదివారు సహాయపడటం సబబనీ, అంతేగాని ఉభయరైతు సంఘాలమధ్య కలయిక సాధ్యపడదనీ జాతీయ కిసానుసభ నాయకులు భారతదేవి ప్రభృతులు తమ వ్యతిరేకతను స్పష్టపరచిరి. ధాన్యం ధరలు పెరుగుదలకు తామిప్పటికీ వ్యతిరేకులమే నని, అలా పెంచటం కొనుగోలుదారులకు నష్టమని కమ్యూనిస్టు నాయకులు చెప్పారు. రాజీకుదరలేదు. కమ్యూనిస్టులు ఆరాత్రిబండికే బెజవాడవెళ్లారు.

ఇండియన్ బెల్లోనా
(రిజిష్టర్డు)
ఇది హిందూదేశపు శక్తివంతములగు మూలికలచే చేయబడిన అద్భుత గుణముగల సలాజ్రీ, పరిపేణము, అంతవాతము, లూటీలు, రాచపుండ్లు, అర్థకర్ర, పదితెగడ్డలు, గవద బిళ్ళలు, సర్పాణి, కొర్రులు, బెణుకులు, కుక్కు, ఎలుక కాట్లకు, గాయాలకు మొదలగు పలువైద్యముల కుపకరించును.
సుఖవిరేచన బిళ్లలు
వాంతి, వికారము లేక మలకోశమును శుభ్రపరచును. ప్రేగులకు సంబంధించిన సకల రోగముల నివారించును. పథ్యములేదు.
ఇవిగాక మూలికాప్రయోగముచే తయారుకాబడిన లోహ, పాషాణ, భస్మ సిందూరములు మావద్ద దొరకును. వాడువిధముల మందుతో పంపుదుము. మాక్యాటలాగుచూడండి.
సిద్ధా ఫార్మసీ - తెనాలి.

పెళ్లి కట్నం 25 లు.

నెల్లూరు తా॥ యునకపాళెం శ్రీ రామిరెడ్డి దశరధరామిరెడ్డిగారికి శ్రీమతి వేమిరెడ్డి రోశమ్మ గారికిన్ని 6—10—44 తేదిన యునకపాళెంలో జరిగిన వివాహ సందర్భమున వధూవరుల పక్షమున జమీన్ రైతుకు కట్నంగా యిచ్చినది. రూ. 25.

వధూవరులకు శుభాశీస్సులు.

నెల్లూరు వెంకట్రామానాయుడు.
పత్రికాధిపతి.

ఏజంట్ కావాలి

గుంటూరులో విడిగా జమీన్ రైతు ప్రతులు నమ్ముటకు యేజంటు కావాలి. —మేనేజరు.

జమీన్ రైతు
13—10—44

స్వాగతము.

రైతాంగానికి ఇది ఆనందోత్సవసమయం. రైతునాయకుడగు ఆచార్య రంగాగారు కారాగారవిముక్తులైరి. వారికిదే మా స్వాగతం, సుస్వాగతం.

అన్యాయం!

మాచిఖండు ప్రాజెక్టు విషయమై జయపూర్ మహారాజా మద్రాస్ ప్రభుత్వాలకు జరిగిన ఒడంబడిక రద్దుకావడం శోచనీయం.

ఉత్కళాంధ్రుల ఆందోళనకు లోనై ప్రభుత్వ మావిధంగా ప్రవర్తించడం ఆంధ్రుల పట్ల మహాపచారం. స్వతంత్ర రాష్ట్రంలేనివారు దిక్కుమాలినవారుగా పరిగణింపబడడం సహజమేగదా! కాని ఇప్పటిచెన్నరాజధాని పరిపాలన ప్రాంగణంలో అధికారయుతంగా మన మాట వినిపించబడేమార్గం లేదాయెను!

ఈ అన్యాయాన్ని అరికట్టవలెను. ఆంధ్ర మహాసభ తక్షణం ఇందుశ్రద్ధవహించి జయప్రదంగా ఆందోళించగలదని ఆశిస్తున్నాము.

సుక్కూరును మించే పోలవరం ప్రాజెక్టు.

ప్రపంచానికల్లా ఆదర్శప్రాయమగు అమెరికాలోని టెనెస్సీ లోయ ప్రాజెక్టును పరిశీలించి వచ్చి పోలవరం (విద్యుచ్ఛక్తి) ప్రాజెక్టు ప్రారంభించుటకై శ్రీ కె. యల్. రావ్. (ఇంజనీర్) గారిని మద్రాస్ ప్రభుత్వం అమెరికాకు పంపింది. ఇది సుక్కూరును మించిన ప్రాజెక్టుకాగలదు.

మద్రాస్-నెల్లూరు ఆదిద్రావిడ మహాసభ.

ప్రథమమద్రాస్. నెల్లూరుజిల్లా ఆదిద్రావిడ మహాసభ శ్రీ కె. సంజీవకామత్‌గారి అధ్యక్షతన సంగంలో 10 తేది జరిగింది. గవర్నరు సలహాదారు స్టాత్ హాంగారు ప్రారంభించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు అయ్యర్‌దాస్‌గారు ఆదిద్రావిడుల కష్టములను ఏకరువుపెట్టారు. అధ్యక్షోపన్యాసంలో కామత్‌గారు "ఆదిద్రావిడులు హిందూ జాతిలోనివారేగాని వేరుజాతిగారనియు, ఆదిద్రావిడుల అభ్యుదయం వారిలోనుంచే రావాలనీ, అర్ధంగా సవర్ణులకృషివల్లనే జరుగదని" అన్నారు.

ఏడింటో క్రైస్తవమతవ్యాప్తికి జరుగుచున్న ప్రచారిపద్ధతులను కామత్‌గారు విరసించారు. (ఒ.వి.)

నెల్లూరు ముచ్చట్లు

—విమర్శకుడు—

కస్తూరిబానిధి గ్రామాలవారి.

ఒక అభిమాని	రూ.	10,000
బుచ్చి	,,	3125
కోవూరు	..	2334
మోపూరు	..	1000
అల్లూరు	..	750
గూడూరు	..	3846
నెల్లూరు	..	4432-11-0
పార్లపల్లి	..	50
చిన చెరుకూరు	..	75
కొమరిక	..	116
తోటపల్లిగూడూరు	..	146
	మొత్తం రూ.	25576-11-0
కస్తూరిదేవి గరల్సు హైస్కూలుకు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు ప్రత్యేకించిన బాపు	రూ.	50000-11-0
జిల్లా మొత్తం	రూ.	75576-11-0

ఇంకను రు 500 లు వాగ్దానములు వసూలు కావలసియున్నవి.

విరాళాలిచ్చిన వ్యక్తులపేర్లు వచ్చేదఫా.

ఎక్కడదీసభ?

10 తేది హరిజనసభ సంగంలో జరిగింది. అగ్రనేతలు మొదలు ఆధ్యక్షులవరకు అందరు పరాయివారై నప్పుడు సంగంలో జరగవలసిన అవసరమేమి కలిగిందో బోధపడడంలేదు. ఎట్లయితేనేం మద్రాసు వకీలు నిష్కామయోగి వలగాని చంద్రయ్య వరుగొత్తి కొచ్చి ఆ మధ్యాహ్నం సంగం రెస్టు హౌసులో దిన్నరు జేసారు. సాయంత్రం బుచ్చిరెడ్డిపాళెం జమీందారు రామచంద్రారెడ్డిగారు తనింట్లో తియ్యాటి తేనీళ్లిచ్చి సన్మానించారు స్టాత్‌గారిని. బుచ్చిలో శివకోటారెడ్డిగారు కట్టిస్తుండిన హరిజన హాస్టలును దర్శించి హర్షించారు. దీన్తో యితర అధికార్ల వక్రదృష్టి మానిపోయింది.

సభకు యెక్కువమంది మాదిగలొచ్చారనివార్త. అందునించేకాబోలు ఆహ్వానసంఘాధ్యక్షులు అరుంధతీయులకు సరైన న్యాయం కలగడం లేదన్నారు. అధ్యక్షుడు క్రైస్తవ తత్వంమీద కొంచెం విసురుకున్నారు.

ఒకవేళ అంబేద్కారుగారి ప్రేరణతో సభ జరిగి ఉన్నా పర్యవసానం ఆయనకు అనుకూలంగా వున్నట్లు కనిపించలేదు.

వారటు-వీరటు

ప్రభుత్వ రేషను అధ్యయికుడు స్టాత్ 12 తేది బండెక్కితే, తిండి అధ్యయికుడు ప్రీస్ట్లీగారు కారులోదిగారు. తిండి దొరా! ధాన్యం రిక్విజేషను విషయంలో కలెక్టరుకు, ప్రభుత్వ ఉత్తర్వుకు కొంత భేదించినట్లు కనిపిస్తుంది. ఏది ఎట్లున్నా ధాన్యం రిక్విజేషను చేస్తే దర రు 142 లు గిడుతుంది. బియ్యంగా యిస్తే రు 145 గిడుతుంది. కావున రిక్విజేషను చెయ్యవలదని, ముందుగా రిక్విజేషను చేసినవారు గూడా బియ్యంగా యిస్తామంటున్నారు అలా తీసుకోమనీ ఏర్పాటుచేయండి.

మరొకమాట. బియ్యం దేశంలో తక్కువవడుతవిగాన గోధుమలుగూడ వాడమని చెపుతున్నారు. అది నిర్బంధించేకుండా యిష్టపడ్డవారికిమాత్రం అన్వయింపచెయ్యాలె, ఆహారం యేర్పాటింపలకు ఏది వారికో ఆదిమారిస్తే రోగాలపాలౌతారనేమాట మా డాక్టర్లనదగింది చెపుతారు.

రామదాసు

7 తేది రామదాసు. రామదాసు పందిళ్ళారాధ్యుల సాంబమూర్తి అయ్యవార్లగారు. పీచు పొక్కువిద్ది అయిన ఘటం. మంచిశారీరసంపత్తు. తెలిసి నటించగల శక్తి.

పంటసాల:— బాలకాలానికి ఈ కవీరుని కిమ్మటి సంగీతం వినగలిగాము. అబ్బా! ఆ హరికాంభోజిలో చదివిన ఆ ఒక్కపద్యమే లక్షలవెల కట్ట దగివుంది. ఆంధ్రదేశంలో కవీరులలో వీరిదే నేడు ప్రధానస్థానము. మీకు చిరపరిచయులైన రాధాకృష్ణయ్యగారినిగూర్చి ఇంతకంటె నేనేమిచెప్పగలను?

కమలాంబ:— ఈ పాత్రధారి టి. జి. కమలాదేవి. పిసీమానటి. ఈమె గానమాధుర్యము మోపూరులో కొండా రాఘవరెడ్డిగారి వివాహసమయమున చవిజూచియుంటారు. మిదియొండలో సంచరించి జడలిన వారికి పన్నీటిజల్లువలె చల్లదనము, ఆనందము, నివ్వగలిగినదీ పటుచటి మధురగానము.

ఇక తక్కిన నటకులంతాగూడా చక్కగానే నిర్వహించారు. అయితే నాటకం ప్రొద్దులోయి ప్రారంభించడం, టూచ తప్పకుండ ప్రదర్శించడంవల్ల పేకువ యూమై, కొంచెం నిస్సారంగావుండినది. మరొకమాట రఘురాముని గానంగూడ మరువతగిందిగాదు. ఇక కొద్దికొద్ది లోపాలు విస్మరించతగినవి.

అవీ-ఇవీ

అమృతాంజనం 'ఆంధ్రపత్రిక'ను ప్రకటించన ముందునుంచీగూడ ఆంధ్రపత్రికకు విలేకరిగావుండి అఖండసేవజేసిన కొట్రా ఆదిశేషయ్యగారిని గౌరవ బెంచిమేజిస్ట్రేటుగా ప్రభుత్వం నియమించిందనేవార్త నెల్లూరును ఆనందంలో ముంచింది.

* * *

నెల్లూరు మార్కెటింగు ఫెడరేషన్ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.

రామచంద్రారెడ్డిగారు అధ్యక్షులు, పెద్ద నన్నపరెడ్డిగారు ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

గుర్తి కుంకాళమ్మ ఉపాసకుడు, అల్లూరమ్మ సేవకుడు, తిరుపతిరావు శ్రీవిరాజితుడు, విజయ నెల్లూరు ఎస్టేటు దివానేకుడు, గుండాలవారిబంధ్రిగ దేహభారుడు, వీరూ సభ్యులు.

* * *

కుక్కబుద్ధి:— నెల్లూరు సబ్‌డివిజనల్ ఆఫీసరు తంబు మల్లారెడ్డిగారికొక కుక్కవుంది. అది అమాంతంగా మనుష్యులమీదపడుతుంది. అందువల్లే ఆయనబంగళాముందు "కుక్కవుంది జాగత్త" అని ఒక బోర్డుతంటుంది. ఈమధ్య యీకుక్కను ఒక పిచ్చికుక్క కరిచి ఆపిచ్చికుక్క చచ్చింది. రెడ్డి కుక్కకు గూడా పిచ్చెటిట్టే ఈమధ్య మల్లారెడ్డిగారినే కరిచి అదీ చచిపోయింది. రెడ్డిగారు కలవుపెట్టి 14 యింజెక్షన్లకిందలో వున్నారు. రెడ్డిగారికి యీవారంలో మూడు లాభాలు ఆత్మకూరుకు ట్రాన్సుఫరు పుత్రికోదయం, కుక్కకాటు. పుత్రికోదయానికి మా యభినందనాలు, తక్కిన రెంటికి మా సానుభూతి వాక్యాలు. మంచి కరెక్టయిన ఉద్యోగి పోతున్నాడే అని మావిచారం.

* * *

బొమ్మా శేషురెడ్డి 1 వెం పెరోలుమీద వచ్చారు. గండవరం దాటగూడదట.

* * *

కె. యల్. నారాయణరావుగారి పెరోలు మరొకనెల పొడిగించారు.

* * *

గాంధుగును అధికాలాదానికి అమ్మినాడన్న నేరానికి శిక్షింపబడ్డ చంద్ర అండ్ కో కోటిలింగంగారి 4 మాసాల శిక్షను అప్పీలులో రెండు మాసాలకు తగ్గించి జుల్మానాను అట్లే వుంచారు. పాపం! కోటిలింగం అంటే అందరికీ సానుభూతి వుంది కాని వారి చర్యపట్ల ఎవరికీ సానుభూతిలేదు.

* * *

గుమ్మపాటి వెల్లపిల్లి శెట్టి కుమారుడు రాధాకృష్ణయ్యశెట్టి గ్యాసపిలండరు జయరాం నోదావారికి రు 12-8-0 లకు అమ్మి. రు 10-8-0 లకు రసీదిచ్చినాడని, పట్టుకున్నారు. వారివద్దకు పంపేటప్పుడు నోట్లు ముందుగా డి. సి. టి. ఓ. వ్రాసుకొని మహజర్ నామా తయారుచేయించి పంపాడట.

లెక్కలలో మరికొన్ని లోపాలు గూడవున్నవట. కథ పైకి రిపోర్టుచేయబడ్డది.

* * *

జగత్కథ:

జగత్తులో నేడు ప్రధానమైనది అధికారం. ఇది మూడింట పంపకంకావలెనని మిత్రమండలిముఖ్యుల నిశ్చయం. ముఖ్యత్రయంలో రాజ్యద్వయం (బ్రిటిష్ రష్యా) మాస్కోలో చర్చలు ఆరంభించడమైనది. అమెరికాప్రతినిధి ఈ చర్చలలో పాల్గొనడుగాని సంభాషణలపోరణిని తిలకిస్తూవుంటారట. అమెరికా అవలంబించే ఈ విచిత్ర వైఖరికికారణం?

క్విబెక్ సంప్రతింపుల అనంతరం కీర్తవ్యం మాస్కోలో జరుగుతున్నదట. క్విబెక్‌లో జరిగిన చర్చ చేనివిషయమై? మనకు తెలియదు. అభిప్రాయభేదములు కల్గినవనిమాత్రంఅన్నారుగాని, చర్చల పోరణిగానీ అభిప్రాయముల లేక తర్కేదముల పోకడగానీ మనకు పొడగట్టదాయెను!

ఇక యూరపియుద్ధం సందర్భమై క్విబెక్‌లో జరిగిన చర్చలపర్యవసానం చర్చిల్ స్టాలినుకు నివేదిస్తారా లేక జపాన్‌పై దూకుడుమాట ప్రస్తావిస్తారా? మొదటిదైతే అమెరికా పాల్గొనవచ్చునే? రెండవదైతే, రష్యాకు మొగమాటంగాని మధ్య అమెరికాకేమి ఆటంకం కలిగించె? కాకపోతే ఇట్లా అర్థం చేసుకోవచ్చు: చర్చిల్, స్టాలినాలలో సమానంగా సభలో ఆసీనులై చర్చించడానికి రూజువెల్టుకుతగును గాని ఆతడి ప్రతినిధికి తగదని ఒక అభిప్రాయం వుండివుండవచ్చును.

* * *

ప్రపంచశాంతి రక్షణసభ (డంబర్టన్ ఓక్సులో రాజ్యచతుష్టయ సమావేశం) సమాప్తికాగా పర్యవసానమిది: ఒక శాంతిరక్షణ సంఘం (సెక్యూరిటీ కౌన్సిల్) స్థాపితమవుతుంది. ఒక ప్రపంచ న్యాయస్థానం ఏర్పాటవుతుంది. మిలిటరీ అధికార్ల సలహా సంఘం ఒకటుంటుంది, సామాజిక ఆర్థిక నిర్మాణ సంఘం ఒకటి వుంటుంది. ఒక సర్వసభ్య ప్రతినిధి సంస్థకూడా వుంటుంది. ఇవన్నీ నూత్నంగా ప్రతిష్ఠాపన కాబోయే 'మిత్రమండలి' అనే అభినవ జాతి సమితికి అనుబంధమైవుంటవి.

శాంతి రక్షణసంఘం ప్రపంచ సాయుధశక్తులన్నిటినీ కంట్రోలు చేయగలిగివుంటుంది. అమెరికా, బ్రిటన్, రష్యా, చైనాలకు ప్రథమంగా, పిదప ఫ్రాన్సుకు ఇందులో శాశ్వత ప్రాతినిధ్యం వుంటుంది. రెండేండ్లకొకసారి ఇతర రాజ్యముల

—కొరవ 5-వ పేజీలో.

ప్లేగ్‌హౌసుపేటలో చుండూరు సుబ్రహ్మణ్యం, రంగనాయకుల కంపెనీవారివద్ద 12 తేది 173 అముదపుడబ్బాలు పట్టుకున్నారు. ఒంగోలునుండి వదవలో 180 డబ్బాలువచ్చినట్లు, 173 నిల్వవున్నట్లు తేలింది. యివేనీ జమవచ్చినట్లుగూడ లెక్కలో కనిపించవు. వారినడిగితే ఒంగోలునుండి మద్రాసుకు పోతూ అనామత్తుగా యిక్కడకువచ్చినట్లు. 7 డబ్బాలలో అముదం కారిపోయినట్లు, ఆకాళి డబ్బాలు చూపమంటే అవి రేకులక్రింద వాడినామని చెప్పినట్లు—

బొమపానం! ఈ ఆముదపు డబ్బాలుగారు ఒంగోలునుండి మద్రాసుకు పడవలోపోతూ మైపాటిపోదిగి 14 మైళ్లు కాలినడకన నెల్లూరుకువచ్చి యిక్కడవుండే డి. సి. టి. ఓ. రాయప్రోలు రామమూర్తిగారి తెలివితేటలతోపాటో కొంచెం రుచిచూచిపోదామని వచ్చినట్లున్నదిచూస్తే,

"దొంగా ఒక మనిషే"

* * *

బజారు ధరలు,

మొలగొలుకులు	పుట్టి 1-కి	144	0	0
సి. వి. వె 24 రు		150	0	0
ఈశ్వర్లు		115	0	0
తేవర్లు		118	0	0
రాగులు		160	0	0
జొన్నలు		230	0	0
సజ్జలు		220	0	0
వులవలు	తూము 1-కి	12	4	0
పెసలు		23	8	0
బంగారు (మద్రాసు) సవర 1-కి		45— 8—0		
వెండి ..	తులం 1-కి	1—3—0		

యుద్ధం

ప్రపంచగతినంతా ఇప్పుడు జర్మనీ శాసిస్తోంది. ఆ దేశం ఇంకా పశ్చిమాన ఫ్రాన్సు అంతర్భాగం వరకూ, తూర్పున రష్యా అంతర్భాగం వరకూ, దక్షిణాన ఇటలీ అంతర్భాగం వరకూ, ఉత్తరాన స్కాండినేవియా అంతర్భాగం వరకూ తన ఆధిపత్యాన్ని స్థాపించింది. ఈ ఆధిపత్యం ఎంతకాలం నిలుస్తుంది? ఎప్పుడు అంతరిస్తుంది? ఎలా అంతరిస్తుంది? ఈ ప్రశ్నలు ఇప్పుడు ప్రపంచంలో ప్రతి ఒక్కరి మనస్సులోనూ మెదులుతున్నాయి.

జర్మనీ ఆధిపత్యం ఎంతకాలం నిలుస్తుంది అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం చాలా కష్టం. ఎందుకంటే, ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ఎన్నో అంశాలు ఆధారంగా ఉన్నాయి. ఆ అంశాలన్నీ ఇప్పుడు ఒక్కసారిగా మన ముందు ప్రత్యక్షం కావడం లేదు. ఒక్కొక్కటిగా ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క రూపంలో ప్రత్యక్షమవుతూ ఉంటాయి. ఆ అంశాలన్నీ ఒక్కొక్కటిగా ప్రత్యక్షమవుతూ ఉన్నప్పుడు వాటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలి. అప్పుడు మాత్రమే ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం సాధ్యమవుతుంది.

ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ఎన్నో అంశాలు ఆధారంగా ఉన్నాయని చెప్పాను. ఆ అంశాలలో ముఖ్యమైనది ఇంగ్లండ్ ఆధిపత్యాన్ని అంగీకరించడానికి ఇతర దేశాలు సిద్ధంగా ఉన్నాయా లేదా అనేది. ఇంగ్లండ్ ఆధిపత్యాన్ని అంగీకరించడానికి ఇతర దేశాలు సిద్ధంగా ఉన్నాయా లేదా

......: జోషీ ముఠా :......

కాంగ్రెస్-లీగ్ ఐక్యత కమ్యూనిస్టుల మతమా?

(రామకుమారవర్మ.)

మద్యపాననిషేధాన్ని తొలగించినందుకు రాజగోపాలాచారిగారు ముస్లింలీగు, కాంగ్రెసువాదులను, ఇతరులను సమీకరించి గొప్పఆందోళనచేశారు. ప్రొహిబిషన్ కమిటీని ఏర్పాటుచేశారు. మద్రాసులోని వాణిజ్య సంస్థలన్నీ పూర్తిగా తోడ్పడ్డాయి. దీనిమీద కమ్యూనిస్టుపార్టీ సహించలేక, కాంగ్రెసు వణుకుతుందని హెచ్చరించి గ్రహించి తన సభ్యులను హెచ్చరిస్తూ పార్టీసభ్యులకు రహస్యసర్క్యులర్ జారీచేసింది. ఆ సర్క్యులర్ 22-10-43 న బెజవాడనుండి జారీచేయబడింది. "పొలిటికల్ సర్క్యులర్ నెం. 22 పార్టీసభ్యులకు మాత్రమే" అను దానినుండి సంగ్రహించిన విషయాలు:-

"మద్యపాన నిషేధం ప్రజలందరినీ కదిపే సమస్యకాదు. దీనిమీద కాంగ్రెసువాదులు, ముస్లింలీగు వారు, మద్రాసు వాణిజ్యసంస్థలు మొదలైన బూర్జువా సంస్థలన్నీ యీ సమస్యనుతీసుకొని పనిచేస్తున్నాయి. కల్లుపాకల పికెటింగు, నిరసనసభలు, ఊరేగింపులు జరుపరాదు, అటువంటి కాంగ్రెసుమీటింగులు జరుగనీయకుండా చెడగొట్టాలి." అంటే దీనిఅర్థమేమి? కాంగ్రెసువారితో తమ పార్టీవారు కలిసిపనిచేయకూడదని స్పష్టంగా తమలోతాము ప్రచారంచేసుకున్నారు. అంతేగాక పై హంకాన్నిబట్టి ముస్లింలీగు-కాంగ్రెసు ఐక్యతకు కలిసి పనిచేస్తున్నారనే దుష్ట పేర్పుకు కంటకప్రాయమైపోయింది. కాంగ్రెసు అధిక్యతను వంపాలని పేర్లపత్రికైనట్లు స్పష్టపడుతోంది.

గడ్డివాములు కాల్చడం కమ్యూనిజమేనా?

శ్రీ ఉ. వరసింహారావుగారిట్లు వ్రాస్తున్నారు: కొన్ని గ్రామాలలో జాతీయ యువజనులను కమ్యూనిస్టులు బాల బాధపెడుతున్నారని వార్తలు వస్తున్నవి. మునుపు రావులపాడులో గడ్డివాములు తగలబెట్టించిన వీరవర్తన జగద్విదితమే. యువజన కాంగ్రెసు సభ్యులను దేశద్రోహులని చినపోగిరాల మీటింగులో బహిరంగంగా వారు ప్రకటించారు. తమపై నిందలు మోపినందుకు కొందరిని కొట్టితమనీ, వ్యతిరేకులందర్నీ హింసాయుతంగా అణగద్రొక్కెదమనీ హెచ్చరిస్తున్నారు. ఇదే కమ్యూనిజమా?

అలీపురం జెయిల్ లో పంచమాంగదళం.

'పీపుల్స్‌వార్' సువార్త:

'అలీపురం జెయిలులో పంచమాంగదళం బట్టబయలాయెను' అనే శీర్షికతో గత ఏప్రియల్ 14 'పీపుల్స్‌వార్' పత్రికలో ప్రకటితమైన విషయావళి: 'అలీపురం జెయిలులో 1600 మంది రాజకీయ నిర్బంధితులున్నారు. వీరిలో 12 గురు కాంగ్రెస్ సోషలిస్టులు, ట్రాట్‌స్కీ అను యాయులు, ఫార్వర్డ్ బ్లాక్ సభ్యులు. వీరు జపాన్ పక్షపాతవైఖరిని మిగతవారిలో ప్రోత్సహిస్తున్నారు. విడుదలైవెళ్లే వారిని విధ్వంసక చర్యలకు పురిగొల్పి పంపుతున్నారు. రహస్యంగా పనిచేసే ఒక కాంగ్రెస్ సంస్థ తమ కార్యక్రమాన్ని ఆమోదించిందని వీరివాదం. విధ్వంసకచర్యలకై బద్ధకంకణులు కమ్మని స్వాతంత్ర్య దినంనాడు ఖైదీల నందరినీ వీరు ప్రోత్సహించారు. కలకత్తాపై బాంబులుపడితే, జపాను వస్తున్నాడు అని వీరు సంతోషించారు.'

గాంధీజీకి జాతీయవాదులు అందజేసిన నివేదికలో మంది. పంచమాంగదళమెవరో తెలిపిందిగదా?

* * *

ఇది నిజమేనా?

కాకివార్త: కస్తూరిబానిధికి వసూలు చేయునట్లు నటించరాదు, చేస్తున్నట్లే వుంటూ, పార్టీనిధిపై ధ్యానం లగ్నం చేయాలి: కమ్యూనిస్టుపార్టీ సభ్యులు.

పల్లపల్లి పరాజయం!

హైస్కూలులో జాతీయ విద్యార్థులు, కమ్యూనిస్టు విద్యార్థుల బలాబలాల పరీక్షజరిగింది. స్టూడెంటుకి ప్రజాశక్తి, S. U. N. స్టూడెంటు పత్రికలు తెప్పించాలను ప్రతిపాదన తీసుకవచ్చారు కామ్రేడ్ విద్యార్థులు. కాని జాతీయవిద్యార్థులా ప్రతిపాదనను త్రోసివేసి, హింద్ ప్రజ, తదితర జాతీయ పత్రికలే తెప్పించాలను తీర్మానంతెచ్చి, మెజారిటీ ఓటుతో ప్యాసుచేయించారు. మావో జిల్లా విద్యార్థి రంగంలో కామ్రేడ్స్ కిదొక పరాజయము.

కావలి డి. ము. కోర్టులో

O. S. 315/42 I. A. No. 236/44

వాదులు: కాకాని చంద్రశేఖరరెడ్డి వగయిరాలు.

ప్రతివాది:: కాకాని దశరథరామిరెడ్డి

యీనెంబరున వాదులు దావాను రెస్టొరుచేయమని కోరి పిటిషను దాఖలు చేసుకొనియున్నారు. ప్రతివాదికి నోటీసుకు 25—10—44 దికి వాయిదా అయివున్నది. సదరు పిటీషనులో ప్రతివాదికిగల ఆక్షేపణలను వాయిదారోజు పగలు 11 గంటలకు స్వయముగా హాజరయిగాని వకీలుద్వారాగాని కోర్టులో తెలుపుకోవలయును. లేనియెడల పరోక్షమందు కోర్టువారివల్ల పిటిషను తీర్మానించబడును.

కావలి 9—10—44 } రేశట్ల రంగయ్య బి. ఏ., వాదులతరపు ప్లీడరు

కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు 12/1944.

వాది: మెట్టుకూరు రామిరెడ్డి.

ప్రతివాదులు: 1. తోట లక్ష్మయ్య 2. తోటచెంచయ్య సాకీను గోగులపల్లి తాలూకా కోవూరు.

యీ నెంబర్న వాది ప్రతివాదుల మీద దావాతెచ్చినందుకు ప్రతివాదులు నోటీసులు జారీచేసుకోకుండా కాలం జరుపుచున్నారు. సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు నిమిత్తం 21—10—44 దికి వాయిదావేయబడియున్నది. యింద్ను గురించి ఆక్షేపణలున్నయెడల వాయిదారోజు పగలు 10 గంటల్కు యీకోర్టుకు హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలెన్నది. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

కావలి 24—9—44 } యం. వెంకటనారాయణయ్య, వాదిప్లీడరు.

ఏలం!

కావలి డి. ము. కోర్టులో

SoNo. 68/1943 E.P. No. 496/1943

వాది:- వాకాటి వెంకటసుబ్బారెడ్డి

ప్రతివాదులు:- 2. పిల్లా కోటి

3. మర్లపాటి కోటిగాడు

6. దొప్పలపూడి కొండడు.

యీనెంబరున 2, 3, 6 ప్రతివాదుల తాలూకు యీక్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 19—10—44 తేదిన కావలి డి. ము. కోర్టు యెదుట బహిరంగముగా యేలం వేయబోవుచున్నారు గనుక పాటదార్లు ఆరోజు సాయంకాలం 4 గంటలకు కోర్టులో హాజరయి పాటలు పెట్టుకొనవచ్చును.

ఆస్తివివరం

కావలి తాలూకా, కావలి సబురిజిష్టరులో చేరిన కావలి నెం11 రు వార్డు కావలి మాలవాడ గ్రామంలో

(1) 2వ ప్రతివాది పిల్లా కోటికి హక్కు అనుభవంగల కాళీస్థలమునకు హద్దులు— తూర్పు జగడం చెన్నయ్య స్థలం. దక్షిణం. పడమర రాజవీధి ఉత్తరం నగరి అంకాలు స్థలం యీ హద్దులలోని 18 అంకణముల కాళీస్థలం యీఆస్తి కావలి కాపు రస్తుకు తాతా చెంచయ్యకు 5—6—39 తేదిన రు 65 లకు నెల 1 కి రు 100 కి రు 0-8-0 లు వడ్డీతో చూపుకు అనుమానం వుంచబడియున్నది. సదరు అనుమానంకు రాబడి సర్కారుపాట రు 60 లు

(2) టిటో నెం 11 వార్డు కావలి మాలవాడ గ్రామంలో 3 ప్రతివాది మర్లపాటి కోటిగాడికి హక్కు అనుభవంగల యిండ్లు కాళీస్థలంకు హద్దులు తూర్పు అక్కాలగుంట వెంకటేశు స్థలం. దక్షిణం కాలిబాట, పడమర బొల్లావెంకటేశుయిల్లు స్థలం ఉత్తరం అక్కాలగుంట వెంకటేశు, మేడగారి యిల్లు స్థలం యీ హద్దులలోవుండే రెండు పూరి మిద్దె యిండ్లున్నూ 20 అంకణముల కాళీస్థలంసర్కారుపాట రు 26 లు.

(3) టిటో నెం 11 రు వార్డు మాలవాడ గ్రామంలో 6 వ ప్రతివాది దొప్పలపూడి కొండయ్య హక్కు అనుభవంగల యిండ్లు కాళీస్థలంకు హద్దులు, తూర్పు పెలిచర్ల రాఘవయ్య యిల్లు స్థలం దక్షిణం దొప్పలపూడి కోటయ్య యిల్లు. పడమర రాజవీధి ఉత్తరం వద్దా సుబ్బమ్మ యిల్లు స్థలం యీ హద్దులలోని 1 అంకణము మిద్దె యిల్లున్నూ, 8 అంకణముల కాళీస్థలం సర్కారుపాట రు 25 లు

సిద్దాంతి వెంకటసుబ్బయ్య వాది ప్లీడరు.

నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన యం. కె. కోరగారి దంతములు కట్టు ఆసుపత్రి.




కృత్రిమదంతములు ఒక్కొక్కటిగాని, పూర్తిసెట్లుగాని కట్టబడును.

పండ్లు కట్టడమేగాడు, దంత - చిగుళ్ళ చికిత్సగూడ చేయబడును. చెడినపండ్లు బాధలేకనే సునాయాసముగా తీసివేయబడును.

డా॥ యం. కె. కోర, ట్రంకురోడ్డు, నెల్లూరు.

హరినాథబాబా అండ్ కో., ముంగమూరువారివీధి :: :: :: నెల్లూరు.



క్యానరిచ్చి అండ్ కంపెనీవారి పోను సైకిలు యితర రబ్బరు బ్రాడక్టులకు ఏజంట్లు.

*

కిర్లొస్కరు, పి. యస్. జి. పంపుల స్టాకిస్టులు.

చిన్న యింజన్లు, పంపింగు సెట్లులు, సైకిలు, సైకిలు ఫిటింగు సామాన్లు, బెల్టులు, సైకిలు, రెంచీలు, స్టవులు, గ్రామఫోనులు, సైకిలుపనస్సు వగైరా రెడీ స్టాకునుండి సప్లయి చేయగలము.

*

మిల్లులు, మిల్లు సామానులు, బాయిలర్లు, వగైరా ఆర్డరు ప్రకారము సకాలములో సప్లయి చేయగలము.

*

మూడుగాలన్ల బక్కెట్లు కపిల విక్రయమునకు సిద్ధముగా యున్నది.

*

మైసూరు కావలసిన సుత్తెల పాదం వగైరాలకూడ అవకాశమునుబట్టి అమ్మబడును.

జమీన్‌రైతు చందా:

సంవత్సరానికి	5—0—0
అర్థ సంవత్సరానికి	2—12—0
విడి ప్రతి	0—1—6


ఈశ్వర్సు రత్నపురుష లేహ్యం బలము,యౌవనముకు (అన్నిషాపులలోను)

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.

శ్రీ దివాకర స్టోర్స్

ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

రాళ్లు బిగించిన చేతి గడియారాలు



సరియైన గంట చూపును, గట్టి మిషను, ఎక్కువ కాలము మన్నును సొగసైనమాదిరి 5 సం॥ పూచీ క్రోమియం కేసుగల చేతిగడియారం రు 16/8 మేలురకం రు 18/- లేడీసైజు రు 20/- రెక్టాంగులరు రు 26/- అన్నిటికంటె మేలురకం రు 36/- రోల్డుగోల్డు 10 సం॥ గ్యారంటీ రు 48/- అన్నిటికంటె మేలు రు 52/- ఒక్కసారిగా రెండుగడియారాల ఆర్డరుకు 10 అణాలు పోస్టేజీ ఫ్రీ.

Calcutta Watch Co., (Sec 150) Post Box No. 12203, Calcutta.

ప్రఖ్యాతి జెందిన పిరెకంపెనీవారి జమున గనేరియా కు

తీటు, గజ్జి, తామర, పొడ సకలమైన చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయును.

ఏజంట్లు:—సి. వి. రమణరావు, ట్రంకురోడ్డు — నెల్లూరు.

1. సిద్ధమకరధ్వజ మాత్రలు:— బలహీనత, తీయ మెు॥ వానికి 40 మా. రు. 15-0-0

2. వసంతకుసుమాకరం మాత్రలు:— మధుమేహము, అతిమూత్రము మె॥ వానికి 60 మా. రూ. 15-0-0.

3. ఆనందసుధ:— సమస్తవ్యాధులకు 8 ఔ॥ రు. 3-0-0.

4. పూర్ణచంద్రోదయం మాత్రలు:— బలహీనతకు వీర్యవృద్ధికి 40 మా రు 10-0-0.

5. స్త్రీసుధ:—స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా. రు. 4-0-0.

6. ఆరోగ్యసుధ:— సమస్త మేహవ్యాధులకు 60 మా. రు. 4-0-0.

మావద్ద యింకను 250 రకముల మందులు మాగ్రంథములును ఎల్లప్పుడును సిద్ధముగా వుండును. డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి. (M.S.M.Ry.)

నవయౌవనము

ధాతుపుష్టికి, కామశక్తికి రమణావిలాస్ సిద్ధి యుక్తమైన ఔషధము. వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకుల రతిక్రీడయందు పాటవం జేసి ఆనంద మిచ్చును. డబ్బా రు. 1-4-0. మదనమంజరిఫార్మసీ, వైద్యశాల, మదరాసు నెల్లూరు: ఆర్యఫార్మసీ, ట్రంకురోడ్డు. ఏజెంటు: మానేపల్లి రామకృష్ణరావు అండ్ కో.,

విద్యార్థి, యువజన కాంగ్రెస్‌లు

నెల్లూరు

విద్యార్థి కాంగ్రెస్‌వారు గాంధీ జయంతివారంలో హిందూ ముస్లిం ఐక్యతగురించి 25 సమావేశాలు ఏర్పాటు జరిపి, 750 జాతీయ పతాకాలను విద్యార్థులలో విక్రయించారు. "స్వరాజ్యం నీరభోజ్యం. భారత విద్యార్థుల స్వాతంత్ర్యోద్యమములో పాల్గొనకుండా చేయలేరు." అను మహాత్ముని సందేశము, గాంధీజీ పటముగల కార్డులు 250 అచ్చు వేయించి విద్యార్థులలో ప్రచారం చేశారు.

బాపట్ల తాలూకా

బాపట్ల తాలూకాలో 20 గ్రామాలలో సుమారు 1000 మంది యువజనకాంగ్రెసు సభ్యుల చేర్పించారు. ఇంకా సభ్యత్వ కార్యక్రమం చురుకుగా సాగుచున్నది.

గాయంవారిపాలెం గ్రామసంఘ ఎన్నికలు 1 వ తేదీన జరిగినాయి. ఈమని నాగిరెడ్డి గారధ్యక్షులు ఈమని నరసింహారెడ్డిగారు కార్యదర్శి మరిముగ్గురు కార్యనిర్వాహకులు ఎన్నుకోబడ్డారు.

దివి తాలూకా

దివి తాలూకా యువజన, విద్యార్థి కాంగ్రెస్ వర్కర్లు సెప్టెంబరు 30 తేదీన చల్లపల్లి కార్యాలయములో సమావేశమై జైలులో దండు నారాయణరాజుగారి మరణముకు సంతాపం వెలిబుచ్చినమీదట, 'కాచిపూడి కూడలి' యందు నిర్మించబడనున్న హైస్కూలుకు తాలూకా ప్రజలతోడ్పడాలని కోరుచు తీర్మానములుచేసిరి.

తాలూకా సంఘఎన్నికలు 30 తేదీనచల్లపల్లిలో జరుగునవి. ప్రతి ప్రారంభికసంఘము ఆయిదుగురు మించకుండా 25 గురకు ఒకప్రతినిధిచొప్పున ఎన్నుకొని తాలూకా సంఘముకు పంపవలెనని ఆర్గనైజరు నందిపాటి చలమారెడ్డిగారు కోరుచున్నారు.

అముదార్లంక : సెప్టెంబరు 19 తేదీన గ్రామయూత్‌కాంగ్రెస్‌సభ్యులు సమావేశమై గ్రామసంఘానికి శ్రీ మండవ గోపాలకృష్ణయ్యగార్ని అధ్యక్షులుగను, వేములపల్లి వెంకటసుబ్బయ్యగార్ని కార్యదర్శిగను, మరి ముగ్గురను కార్యనిర్వాహకవర్గసభ్యులుగను ఎన్నుకొన్నారు.

చినకళ్లేపల్లి : సెప్టెంబరు 12 న గ్రామ యువ కాంగ్రెసుకు శ్రీ బొబ్బా సీతారామయ్యగారు కార్యదర్శిగను, మరి ముగ్గురు కార్యవర్గసభ్యులుగను ఎన్నుకోబడిరి.

నెల్లూరు జిల్లా యువకాంగ్రెసువారుంకు విజ్ఞప్తి.

నెల్లూరుజిల్లా యువజనకాంగ్రెసు ఆర్గనైజర్ కె. యల్. సింహాగారిట్లు వ్రాయుచున్నారు. "జిల్లాలో యింతవరకు యువజనకాంగ్రెస్ సభ్యత్వం యేమంత చురుకుగా జరగటంలేదు. సభ్యులజేర్పించు అవసరం లేదీ అనన్నమాటున్నది. ఏగ్రామానికాగ్రామం కాంగ్రెసు యువకులే ముందంజవేసి, సభ్యుల చేర్పించు కార్యక్రమమును కొనసాగించ ప్రార్థన. సభ్యత్వ సభ్యత్వ పుస్తకాలు వలయువారు నా చిరునామాకు (భారతీసదనం, రైలుకట్టదూర్పున, నెల్లూరు) వ్రాసి తెప్పించుకొనప్రార్థన"

నెల్లూరు రైళ్ల రాకపోకలు.

ఉత్తరాదికి

		వచ్చువేళ	బయలుదేరువేళ
ఎక్స్‌ప్రెస్	ప.	11–51	11–55
ప్యాసింజర్	ప.	3–5	3–10
మెయిల్	రా.	10–13	10–18
ప్యాసింజర్	రా.	12–11	12–18

దక్షిణాదికి

మెయిల్	తె.	4–42	4–47
ప్యాసింజర్	తె.	4–51	4–58
ప్యాసింజర్	ప్ర.	12–24	12–31
ఎక్స్‌ప్రెస్	ప.	2–38	2–42

గాంధీ జయంతి.

నెల్లూరు విద్యార్థి కాంగ్రెసు.

పతాక వందన సమర్పణానంతరం, పట్టణ విద్యార్థి కాంగ్రెస్ యాజమాన్యమున 9 తేది సాయంత్రం 6.30 గంటకు టౌనుహాలులో సుప్రసిద్ధ కాంగ్రెస్ దేశభక్తులు శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన గాంధీ జయంతి అత్యంత జయప్రదంగా జరిగింది. 'గాంధీజీ జీవిత సందేశం' గురించి జమీన్‌రైతు సహాయసంపాదకులు శ్రీ చుండి జగన్నాథం గారుపన్యసించారు. జాతీయ విద్యార్థులు యం. వెంకటేశ్వర్లు, ఆర్. నాగభూషణం, యం. వి. రమణారెడ్డిగారలు జాతీయగీతాలతో సభ ప్రారంభమైంది. పట్టణ విద్యార్థి కాంగ్రెస్‌వారి సంవత్సరం జరిపిన బహిరంగ సమావేశాలలో ఇదే ప్రథమం. వెయ్యిమందికిపైగా విద్యార్థులొచ్చారు. వి. కాంగ్రెస్ కార్యదర్శి యస్. వి. రమణారెడ్డి వందనములతో సభ సమాప్తమైంది.

* * *

స్టోన్‌హౌస్‌పేట, పత్తేఖాన్‌పేట యువజనసంఘాల యాజమాన్యమునగూడ ఈవారంలో జయంతి పుర్వాలు జరిగినవి.

* * *

కోవూరులో 4 తేది ఉదయం 75 జతల ఎడ్లచే లాగబడు రథముపై గాంధీజీపటము నలంకరించి, ఉత్సవము, రెండువేల మందికి అన్నదానము, రాత్రి బహిరంగసభ జయప్రదంగా జరిగినవి.

* * *

కందుకూరు యువజన కాంగ్రెస్ యాజమాన్యమున జయంతి వారంలో పతాకవందనం, నూలు వడుకుపోటీలు, అఖండ సూత్రయజ్ఞం, హిందూ-ముస్లిం సఖ్యతకు ప్రార్థనలు. గాంధీజీ జీవిత సందేశముపై ఆఖరురోజున శ్రీరామచంద్రుని వెంకటప్పయ్య, చుండి బాలరామయ్యగారలు ఉపన్యసించిరి. జయంతిలో రెండు, మూడు వందల మహమ్మదీయులుగూడ పాల్గొన్నారు.

* * *

దివితాలూకా రైతు, యువజన, విద్యార్థి కాంగ్రెస్ వర్కర్లు చల్లపల్లిలో పతాక వందనము జయంతి జరిపారు. బహిరంగసభ సమావేశాలకు రైసెన్సు నివ్వలేదు!

* * *

గాయంవారిపాలెం (గుంటూరు) గ్రామయువజన కాంగ్రెస్‌వారు జయంతి జరిపారు. ఇక్కుర్తి వకుళాభరణంగారు సభాధ్యక్షతవహించిరి. అక్కి వెంకటసుబ్బారెడ్డి, యీమని నారసింహారెడ్డి, యీమని నాగిరెడ్డిగార్లుపన్యసించిరి.

* * *

శ్రీ మైనేని రామకోటయ్యగారి అధ్యక్షతన గాంధి జయంతి దిగ్విజయంగా జరిగింది. వాసిపాముల బ్రహ్మానందంగారు జాతీయగీతములుపాడినపిమ్మట, అ. బసవయ్య, అ. భాస్కరరావుగారలు ఉపన్యసించిరి. స్థానిక యువజన విద్యార్థి కాంగ్రెసుల యాజమాన్యాన సభ జరిగింది.

* * *

కస్తూరిబా నిధికి మండపా రైతుసంఘ వర్కర్ మూర్ఖు పద్మనాభం, రాజారావుగారలు 21 రూపాయలు వసూలు చేసిరి.

గుంటూరుజిల్లాలో కొత్త హైస్కూళ్లు

గూడవల్లి, భట్టిప్రోలు, కావూరు గ్రామాలలో కొత్తగా హైస్కూళ్లు ప్రారంభింపబడినవి.

పీటికొరకు గత సంవత్సరం జిల్లా జాతీయ విద్యార్థిసంఘం, ఈయేడు జిల్లా విద్యార్థికాంగ్రెసులు ఆందోళన సాగించిన విషయం పాఠకులకు తెలిసియేయున్నది.

విలియం ఫిలిప్సు.

రూజ్‌వెల్టు అంతరంగిక కార్యదర్శి బ్రిటిష అమెరికా రాజకీయాలలో కుపాకారేగుటకు కారకుడైన విలియం ఫిలిప్సుకు పాత వుద్యోగం (ఢిల్లీ) ఖాయమైనది.

వారేమంటున్నారు?

—:o:—

గాంధీమహిమ : అందరివలెగాక బాపూజీ తన జీవితకాలంలోనే సమస్త మానవ ప్రపంచంయొక్క సౌహార్దాన్ని చూఱగానడమే కాకుండా, జగత్కల్యాణసంధాతగా భావింపబడడమే విశేషం. ఈ మహాభాగ్యం ప్రపంచచరిత్రలో ఏ మతప్రబోధకులకు లభించింది? ఏ రాజకీయవేత్తలు సంతరించగలిగారు?—'దక్కన్‌వైశ్యపత్రిక'

అకాలభంగం : శ్రీ కార్ల్‌స్టన్ దొరగారువెలువరచిన అభిప్రాయాలు చాలా ఆశాభంగ కరంగా వున్నాయి. వారి రిపోర్టులో శ్రీకాకుళంజిల్లా క్షేమంగా వుండవగ్గదని కాదన్నట్లు. అందుకు తగిన అవకాశాలు చాలాతక్కువ అన్నట్లు. ప్రస్తుతం ఇక్కడవుంటూన్న జిల్లా వ్యవసాయశాఖ కార్యస్థానాన్ని ఇక్కడనుండి మార్చేప్రయత్నం జరుగుతున్నట్లుకూడా తెలుస్తోంది. అదే నిజమైతే ఆశాభంగంకాదు?- "ప్రజావాణి"

ఉపేక్షాభావము : ఈ రోజులలో వ్యవసాయము కొంతవరకు గిట్టుబాటుగా కనిపించుచున్నది. అయినను చేయగలిగినదానిసైనను చేయక కేవలము యుద్ధానంతర ప్రణాళిక ప్రసంగములతో పొద్దుపుచ్చుట జరుగుతున్నది. సక్రమముగా సమర్థతతో సాగుచున్న వ్యవస్థ ఏర్పరుపవలెను చేయగలిగినదిలేదన్న ఉపేక్షాభావములో కాలముప్యర్థమై పోవుచున్నది.—'వ్యవసాయి'

కస్తూరిబానిధి వసూళ్లు

గుంటూరుజిల్లా రైతుసంఘ (రిజిస్టర్) కార్యదర్శి శ్రీ అంచే జగన్మోహనరావుగారిట్లు వ్రాస్తున్నారు: కస్తూరిబానిధి వసూళ్ళ సందర్భంలో రైతుసంఘసేవకులు, రైతులు చూపించిన ఉదారతకు సంతసిస్తున్నాను. యింకా యీ నెలాఖరువరకు వసూళ్లు సాగిస్తారని తెలుస్తాయున్నది. యీనెలరోజులలో కస్తూరిబా నిధి సంఘంతో కలిసి వసూళ్ళనిమిత్తం అందరు రైతాంగసేవకులు తిరుగవలసినదనియూ రైతులు విరివిగా చందాలుయిచ్చి వారిజాతీయతను ప్రదర్శించవలసినదని ప్రార్థిస్తాయున్నాను.

గాంధీజయంతి అన్ని గ్రామాలలోను పట్టణాలలోను దిగ్విజయంగ జరిపిన సేవకులకు రైతులకు కృతజ్ఞతాపూర్వకవందనాలు.

గుంటూరుజిల్లాలో ధాన్యంధర

గుం. జి. రైతుసంఘ (రిజిస్టర్డు) కార్యదర్శి అంచే జగన్మోహనరావుగారిట్లు వ్రాస్తున్నారు: గుంటూరు జిల్లాలో ధాన్యంబస్తా రు 11-1-0 నుంచి 10-10-0 లకు తగ్గించినారు. రైతు కొనుగోలు చేసుకోవలసిన వస్తువులధరలు యేమాత్రముతగ్గక యిదివరలోవున్నధర 11-1-0 యే రైతుకు చాలదని ఆందోళనచేస్తున్న యీసమయంలో ప్రభుత్వం వున్నధరనే తగ్గించుట రైతుకు అర్థికముగా హానికరము.

లోగడ రైతుల జిల్లాసంస్థయగు కోఆపరేటివ్ మార్కెటింగు ఫెడరేషను వడ్లుకొనుడు వియ్యమునే సప్లయిచేసిన ఫలితంగా వడ్లు- బియ్యము ధరల మధ్య హెచ్చుతేడాలు గమనించి జిల్లాకలెక్టరు గారు వడ్ల బస్తా (166 పా)కు గోనెతో సహా రూ 11-9-0 లు ధర నిర్ణయించారు. పంచిగాని మిల్లు దగ్గర బస్తా ఒకటికి రు 11-1-0 ధర రైతులకు యివ్వబడుచున్నది.

ఈధర తగ్గుదలకు 30 వ తేదీ జిల్లా ఆహార కౌన్సిలులో రైతుప్రతినిధి, మార్కెటింగు ఫెడరేషన్ అధ్యక్షులునగు శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు రైతులతరపున తమ అసమ్మతిని ప్రకటించిరి. ధరల తగ్గింపుకు కారణం కలెక్టరుగారు కౌన్సిల్‌లో చెప్ప నిరాకరించిరి.

పై పరిశీపఫలితంగా, మా ర్కెటులో నేటి బియ్యంధర కనుసుబ్బంగా వడ్లధర రు 11–9–0 లకైన పెంచవలసిందిపోయి, రివెన్యూబోర్డువారు వడ్లధరను రు 10–10–0 లకు తగ్గించినట్లు తెలియుచున్నది. ఇది రైతులకు దాహాటంగా కీడుచేయ మంకించుచు యనిపించుకొనును.

కమ్యూనిస్టులు రైతుసంఘాలపేరుతో ప్రభుత్వ కంట్రోలురేటుకో రైతుల కముపునింపుమందని ప్రభుత్వానికి వంతపల్కుతూ, రైతుల కన్యాయమే చేస్తున్నారు. వారి రైతాంగ దుష్ప్రచారాన్ని ఆరికట్టుతూ, బస్తా 12 రూ. ధర రాబట్టుకొనుటకు రైతులం తీవ్ర ఆందోళన సాగించాలి.

వస్తోంది త్వరలో

తెలుగు పత్రికాలోకంలో ఒక కొత్త వెలుగు.
యావదాంధ్రదేశమూ రెండేండ్లుగా ఆతృతోత్సాహముతో నిరీక్షిస్తున్న
సర్వాంధ్ర జాతీయ దినపత్రిక.

ఎడిటర్:
శ్రీ న్యాయపతి నారాయణమూర్తి

నిర్భయవార్తలు, నిష్పాక్షిక విమర్శలు, ఎన్నెన్నో శీర్షికలు, :: అపూర్వాలంకరణలు. మహిళా ప్రేమవనంలో చంద్రోదయం, కార్మికకర్షక కార్యక్షేత్రంలో జ్ఞానభానోదయం, ఆంధ్రయువజనాభ్యుదయపథంలో యుగోదయం.

ఇదే "మహోదయం"

డబుల్ డెమ్మీసైజు : 4 పేజీలు ఒకఅణా.

ఏజన్సీలకు, ఇతర వివరాలకు:—
ప్రెస్ సర్వీస్‌ఆఫ్ ఇండియా,
పీరశక్రిశారీధి.
మైలాపూరు, :: :: మద్రాసు.

కావలి డి. ము. కోర్టులో

అసలు 48/1944.

వాది: యిప్పగుంట బాలసుబ్రహ్మణ్యం
ప్రతివాదు: 1. ఇప్పగుంట లక్ష్మీనరసింగరావు
2. ఆ. రామమూర్తి.

యీ నెంబర్ను వాది ప్రతివాదులమీద భూముల పంపకమునకు ప్రార్థనతో దావా చేయియున్నందున 1, 2 ప్రతివాదులకు దావా నోటీసు నిమిత్తం 17–10–44 తేదికి వాయిదాపేయబడివున్నది. 1, 2 ప్రతివాదులు ఆదినం పగలు 10 గంటలకు పైకోర్టువారి యెదుట తమ ఆక్షేపణలను తెలుపుకోవలసినది లేనియెడల 1, 2 ప్రతివాదుల పరోక్షములో యుక్తపార్థిగా తీర్మానించబడును.

కె. చంద్రశేఖరం, వాది అడ్వకేటు.

నిర్వచనాలు.

—చూమాటి గాంతి.

వల్లెపడుచు:—గడ్డిగంప నెత్తిమీదపెట్టుకుని గంతులేస్తూ పంటవేలో పిచ్చలవిడిగా విహారం చేస్తున్న సిట్టంసమూహాన్ని వెంటెతనంగా తిట్టిపోస్తూ ప్రొద్దు తిరిగేలోపునే లేగదూడలకు మేతను సరఫరాచేసి సంతోషంతో జీవయాత్రను సాగించే రైతురాజపు క్రమజీవి!

రాచకన్నియ:—అదుపు ఆజ్ఞలేని ఆయాల అతిపత్యంక్రింద పెరిగి, పిదపవెంబడివెళ్లే మానవులను విలతమృగాలక్రింద విలోకిస్తూ, విచ్చలవిడిగా విహరించటేత్తవై అంతఃపురాలనే జైళ్లలో అష్టపైశ్వర్యాలతో జీవితాన్ని గడుపుకునే అనాథజీవి!

డాన్సింగ్‌గర్లు:—తన అంగసౌష్టవబహిరంగ ప్రదర్శనభాగ్యంమూలాన ప్రేక్షకజనానికి పిచ్చి లేకొల్పించి, పెద్దలు యింటివస్తుసంపాదించిన కొద్దిపాటి ఆస్తిని దార్యాపట్టంతోనహా చెరనమ్మటానికి ప్రేరేపించే బాదంపీర్‌లాంటి కమ్మని బాలిక!

సినిమాస్టార్:—స్టూడియోలో నిల్చుండిని ఎంతమాత్రం ఎదురుచెప్పలేని చెక్కబొమ్మలాంటి మేకప్ మణి!

జమీందారీ ముఠా ఎవరు?

'ప్రజాశక్తి' అసత్యప్రచారానికి జవాబు.

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారిపై వ్రాస్తున్నారు: ప్రజాశక్తిలో "జమీందారీ ముఠాతో రైతు కాంగ్రెసు నాయకునిసహకారము. అన్న శీర్షికక్రింద సెప్టెంబర్ 27 తేదిన శ్రీ మాదెంపాటి సీతారామయ్యగారు లేనిపోని అక్రమ వింధలను కల్పించి దిమ్మిస్తూ అవ్యక్తమైన వ్రాకలనయిచ్చిరి. దానిలోని హాస్యము మంకు బదానివ్వదలచితిని. చంద్ర రాజేశ్వరరావుగారిపై రచింపబడిన పార్టీ విర్మాణము. అన్న వుప్రకరములో తామే పోటి సంఘము పెట్టుకొవపంని వచ్చినదని వాపోయినారు. కనుక పోటిసంఘ మెవరిదెనది వారు తెలుసుకొని ఆపదం వాడవలసినది.

యూనియన్ ఎన్నికలు.

దేవరకోట కోఆపరేటివ్ యూనియన్ ఎన్నికల విషయము: శ్రీ సీతారామయ్య, చల్లపల్లి నారాయణ రావుగారలెవరూ నన్ను కలుసుకొనియుండలేదు. నారాయణరావు, కోదండరామయ్య గారలుమాత్రము దివితాలూకా రైతుసంఘ కార్యాలయములో నన్ను కలుసుకొనిరి. తదుపరి యూనియన్ఆఫీసులో వీరు, మరికొందరు కమ్యూనిస్టులు కలుసుకొని యూనియన్ అధ్యక్షునిగా వుండవలసినదనిన్ని, ఉభయ రైతుసంఘములు కలసి జమీందారీశక్తుల నెదుర్కొనవలెననియు, అందులకు నా సహకారమవసరమనియు చెప్పిరి. కాని రైతుసంఘమతరపున నన్నెవ్వరు కలుసుకొనలేదు. అట్లువారు చెప్పినచో వారికో సంప్రదించేవాడినేకాదు. ఏలనన నేను వారి పోటిరైతుసంఘమును గుర్తించలేను.

ఏనా, వారికినమాదానముగ కో ఆపరేటివ్ వ్యవహారములోను, రైతు సమస్యంలోను కమ్యూనిస్టులతో కలసి పనిచేయ జాలననియు, పుంటకాలయూనియన్‌నుండి ప్రతినిధిగా నేనెన్నుకోబడిన విషయము నాకు తెలియదనియు, మా గ్రామములో నాపేరుగల వ్యక్తులు పదివురుండుటచే మరొక రైయుందురేమోననియు, కాక నేనే ప్రతినిధిగా ఎన్నుకొనబడినప్పటికి నేను తొలగి మా సొసైటి నుండి మరొకరినిపంప ప్రయత్నించెదననియు, సమావేశములో నేను పాల్గొననియు ఖచ్చితముగా రెండుసార్లు చెప్పియుంటినేకాని గ్రామములోవుండి సమావేశమునకు వచ్చెదనని వాగ్దానముచేసితినన్న వారి ప్రకటన అసత్యము. మోసభరితము. కో ఆపరేటివు గుమాస్తావచ్చి ప్రతినిధి ధనము రు 1-0-0 కట్టమన్నవురుకూడ నేను అదిచెల్లించ నిరాకరించితిని.

రైతు సమస్యలనుగూర్చి చర్చించినపుడుగూడ, కమ్యూనిస్టులతో కలసి పనిచేయుట కుదరదనియు, రైతాంగప్రదానసూత్రములోనే యిరువురికి భేదాభిప్రాయముండి, దృక్పథములు వేరైయుండ కలసి పనిచేయుట అసంభవమనీ తెల్పితిని.

నేను 1925 నుండిగూడ కాంగ్రెసు సేవకుడనని గర్వపడెదను. కాంగ్రెసు సాంప్రదాయములకు కళంకముతెచ్చుట నేను సహింపజాలను. కాంగ్రెసు సాంప్రదాయములన్న ఏవో తెలియని సీతారామయ్యగారు వా చర్యమూలమున కాంగ్రెసు సాంప్రదాయములకు కళంకముకల్గునని చెప్పుట హాస్యాస్పదము. నేనేకాంగ్రెసు, వాదిని సమావేశమునకు వెళ్లవద్దని చెప్పియుండలేదు. కాన నేనాపినవ్యక్తి ఎవరో బహిరంగపరచుట ఉత్తమము.

ఆ సమావేశమునకు వచ్చిన ప్రతినిధులందరితోను, మా కార్యాలయమునకు పిలిపించి మాకస్తూరిబాపిడికి విరుగా వసూళ్ల విషయంచుటలో తోడ్పడవంపినదిగా కోరినానేగాని యేంకపక్షమునకు ఓటివ్వవలసినదిగా వారికి నేను చెప్పనేలేదు.

జమీందారీ శక్తులను బలపరచేదెవరు?

నేను జమీందారీ సిద్ధాంతమునకు వ్యతిరేకుడను. నేను వారిశక్తుల నెప్పుడూబలపరచను. ప్రజాసమిష్టి భూములలో జమీందారుడు చేయుచున్న అక్రమ చర్యలమగూర్చిన్ని. అదవసు శస్తులను గూర్చిన్ని 18-9-44 తేది "ఆంధ్రపత్రిక"లోనే ప్రకటనచేసి యుండిని, భారంలోకుడు, సమిష్టిభూములంతా, రైతు సంఘంతరపున 1930 నుంచి వ్యవసాయము చేయుచునే యుంటిని. లోగడ కాంగ్రెసు మంత్రివర్గ హయాములో ఎస్టేటు ల్యాండు అక్టు కమిటీవారికి గూడ మాకాలాకాలో జమీందారుచేయుచున్న అక్రమ పర్యంసుగూర్చి నివేదిక యిచ్చియుంటిని. ఆ సమయములోనే, యీనాడు కమ్యూనిస్టు నాయకులనబడే బటువంటిన్ని, దివితాలూకా (పోటీ) కమ్యూనిస్టు రైతుసంఘ ఉపాధ్యక్షులైనట్టిన్ని, రైకో-ఆపరేటివ్ యూనియన్‌కు లోగడ డైరెక్టరు. నేటి అధ్యక్షుడునూ అయిన శ్రీ చంద్ర రామలింగయ్యగారి కుటుంబమే యీనాడు జమీందారీ ముఠాకు చెందినారని; వారు వ్యవసాయించే కంభంనేని రాజగోపాల ప్రసాదుగారితో కలసి సామూదాయక భూములైన అదవులను జమీందారువద్దనుండి రైతు, కాంగ్రెసు సంఘముల అండగన లెక్కచేయక, స్వల్పధరలకు తమ స్వార్థమునకొని, జమీందారీ శక్తులను బలపరచి, రైతాంగమునకే ద్రోహముచేసి, కాంగ్రెసు ఆశయములను మంటగలిపిన ప్రధము రైతు ద్రోహులేనని; యిట్టి వారి అవకతవకలవల్లనే జమీందారు పోరంబోకులు మొదలైన సమిష్టి భూములను అమ్మ సాహసించగల్గుతున్నాడని దివితాలూకా రైతులెవరైనా మడుగగలరా: ఇట్టి యదార్థమును మళ్ళపరచి తమ పార్టివారి చర్యను కప్పిపుచ్చి, నేను జమీందారీ శక్తులను బలపరుచుచున్నానని వారి ప్రకటన, ఘోరము, ద్రోహమున్నూ. రైతుసంఘ పెద్దలమనేవారే యీవిధముగ సమిష్టి భూములను ఆక్రమించుకుంటూంటే, రైతాంగ సేవకు వారెట్లుపకరింతురు.

కాన వారిచర్యలే కాంగ్రెసు సాంప్రదాయములకు విరుద్ధములని తెలుసుకొన ప్రార్థన.

నెల్లూరు డి. ము. కోర్టులో

అసలు నెం 676/43.

వాదులు: కొనిమెర్ల రంగుర్నాధం వగైరాలు
ప్రతివాదులు: 1. శింగంశెట్టి వెంకటేశ్వర్లు.

1 వో ప్రతివాది శింగంశెట్టి వెంకటేశ్వర్లు—

యీ నెంబరున వాది దావాఆస్తిస్వాధీనముకు మీ వగైరాలమీద దావాచేసినందుకు నోటీసు నిమిత్తం శే 19-10-44 దికి వాయిదా వేయబడ్డది. అదినం వగడు 10 గం॥ కోర్టుకుహాజరై కోర్టువారితో మనివి చేసుకొనవలయును, లేనిచో మీ పరోక్షమందుకీర్మా ఏంచబడునని తెలుపడమయినది.

వెల్లూరు. 11-10-44. } పి. వి. కృష్ణయ్య. వాది వకీలు

చిత్ర జగత్తు

దాసి అపరంజి

తెలుగు పుష్పవల్లివటించిన తమిళచిత్రం. ఆంధ్ర దేశంలోగూడ సంచరించబోతున్నది. పుష్పవల్లిని బాగానే ఉపయోగించుకొన్నారుగాని కథావిర్వహణం ఒకవద్దతిగా వనువలేదు. ఎంటర్‌టైనింగా వున్నప్పటికి "మంగమ్మ" స్థాయిదప్పలేదు చిత్రంలో. సౌండ్, కెమెరాలు సాధిగానే నడిచాయి. మ్యూజిక్ ఓమోస్తరు; హాస్యం, మధురం కృష్ణకుమారి అపందర్భ 'హ్యూమర్'కన్న బాగానేవుంది. ఇంకేం కావాలి మీకు?

స్టుడియో వార్తలు.

ఇలరామయ్యగారి 'జనని'మే ముందు విడుదల కాబోతున్నది. • • •

'తహశీల్దారు' ప్రయోగానికి మరొకవారం వాయిదా. • • •

నారాయణరావు అటు వాహినిలో, ఇటు కాల్‌దారులో ధనుమతి సాహచర్య లభ్యంవల్ల స్వర్గసీమ అనబడేచిరల్లో కవితాగానముతో మమరమయ జీవితాన్ని పరిమళింపజేస్తున్నాడన్నమాట.

• • •

కమలాకోట్నిస్ పాంచోరి అద్భు ప్రొడ్యూన్సువారిచే నెలకు నాలుగువేల రూపాయలకు బుక్ అయిందట. ఖజాంచి నిర్మాతన్నట్లు పిహిందీ ఉచ్చారణాదికాదు ఆకర్షణీయంగా చేసుకొని పుట్టినింటికి యింతపంచి పేరు తేవమ్మా! • • •

ఆంధ్రమహిళాసభలో శరన్నవరాత్రిపేర కన్నాంబ, పుష్పవల్లి, కమలాకొట్నిస్, సుబ్బులక్ష్మి వసుంధరాదేవులు, చమక్ విూసంతో చర్చనీయు రాండ్రైనారనినార్త. • • •

"గొల్లభామనై యావనికొప్పుకొంటి
నృపతీ బగపేటికి చల్ల జిందిన్న.
—లక్ష్మీరాజ్యం.

• • •

రాజేశ్వరి వనివాసమద్దంలోవుంది.

చతురమయశిల్పి దుబంగమూషడాదు ద్రాక్ష భక్తి గల పాదుకల్నే 4 లంపలకు అమ్మివారిండే, ఇక 'దేవభక్తి' పెల నిర్మయింపగలమా?

• • •

భీష్మదేగాదు భీష్మదర్భుడుగూడి అప్రసవ్యాపం చేశాడా? అంతా నరుడుదాటయిందనీ, త్వరలో భీష్మ దర్శనమనీ అనరువార్త.

• • •

ప్రొడ్యూసర్, హీరో, మ్యూజిక్ డైరెక్టర్, డైరెక్టర్, అన్ని నాగయ్యగారినెత్తిన్నే వద్దనబడాపం:
"నీవల్ల గుణదోషమేమున్?"

• • •

రామయ్య వాకిట కొల్లాపూర్ ప్రయాణశిరీషాన్ని వన్నాంది తారు. పిల్లయ్య దర్శకుడు.

• • •

నిశ్శబ్దం. ప్రైవేటు....
జగన్నాథ్.
ఉమాశంకర్.
వాణి.
? ప్రేమయుంది.
రోహిణి. —"టార్జి"

లోకాభిరామాయణం:

(మొదటి పేజీ కొరవ)

ఏటికో అప్పుడే ఇందువిషయమై పెదమార్గం' వచ్చిన వని వినికిడి. ఈవార్త అసత్యమని భావింపగోరుతున్నాను.

• • •

'మనిషికారి' Race of mankind అనే గ్రంథం సైన్యంలో బోధనకై వినియోగం కారాదని అమెరికాలో ఆదికాళ్లు కనించారు. సై. యం. ని. ఏ. వారు దీనిని తాకరాదని ఆజ్ఞాపించబడింది.

ఏమున్నదీగ్రంథంలో అంతటి ప్రమాదకరమైన పాఠాం? గ్రంథరచయితలు: కొంచియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లిద్దరు. ఉన్నమాటచెపితే, తంయూరు ఆచ్చిరాదు: వారన్నముక్కలివి: 'నాగరికత ప్రత్యేకజాతి లేక తెగ సామ్యకాదు. ఇది చరిత్ర ప్రవిధం. యూరప్‌లో ఆడపులింకా కొట్టివేసి జనపదాయ రేవకమునుపే, ఆఫ్రికాలో గొప్పసిగ్రోదాక్యాలు వర్ధిల్లినవి. ఎరతోడగల యూరపీయులు చర్మంధరించి ఇనుపెలువంటిదో ఎరుగని రోజులలో, వీగ్రోయి చక్కటి దుస్తులవేసుకున్నారు. ఏనప్పటికీ అమెరికాలో, ప్రపంచంలో ఆధ్యాహంకారం అమితంగా వుంటున్నది. 21వ శతాబ్దంలో మనవర్యాతివాత మన పెద్దమొద్ది చేష్టలను వర్ణింపుమని హేళనచేస్తారు.'

కావలి డి. ము. కోర్టులో

O. S. 148/42.

వాది: అత్మకూరు వనకాశమ్మ
ప్రతివాదులు: అత్మకూరు యానాదినాయుడు వగైరాలు.

కోవూరు తాలూకా తలమంచి గ్రామంలో 4 వ ప్రతివాది తాలూకు ఆస్తి వివరం:-

(1) నె 281 రు పట్టాదారులు మొదలూరివాడవద్ద దేను పర్వి నె 58 రు యు 1-40 ట్లలో వారికి హక్కుగం వమిష్టిగ నఖం యు 0-70 ట్లు గాక తదిమ నఖం యు 0-70 ట్లు.

(2) దిగో పట్టాదారులు కోయమాగాడి నర్సి నె 277/2B రు యు 2-67 ట్లలో తెట్టన్నకయ్య అనే పేరుగం భూమిలో వదమర పార్శం యు 1-14½ ట్లలో వారికి హక్కుగం వమిష్టిగ నఖం యు 0-87½ సెంట్లు యాలం 8-11-44

పి. సత్యనారాయణ, వాది-ప్లీడరు.

GREETINGS. ● శుభకాంక్షలు.

BHARATI MART
(DRAPERS)
MADRAS :: NELLORE.

We thank our esteemed custumers for their continued Patronage and

Wish them a
Happy Deepavali
AND
Prosperous New Year

As a greeting to our Patrons we offer our New stock English Fabrics at the following

Rates: Rs. 1-3-3, 1-5-6 Per Yard

From 14-10-44

భారతీ మార్టు
నెల్లూరు :: మదరాసు.

నిరంతరంగా మాయందు ఆదరముచూపి,
మమ్ము పోషించిన పోషకవర్గానికి
శుభస్కరమైన దీపావళి
ఆనందకరమయిన నూతన వత్సర
శుభకాంక్షలు అందజేస్తున్నాము.

దీపావళికానుకగా, నూతనంగా మాయందేరిన ఇంగ్లీషు వేస్టిక్ క్లాత్ రేటులను 14-10-44 నుండి విక్రయిస్తాం.

గజానికి రు. 1—3—3. 1—5—6.

Printer, Publisher, & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St., Nellore (S. I.)